సాక్షి 24|7
యాదాద్రి భువనగిరి
ఆదివారం 20-8-2017

అందాల పోటీల్లో పోచంపల్లి ఇక్కత్..

పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు జాతీయ స్థాయిలో మరోసారి ప్రాచుర్యం లభించింది. కేరళలో శుక్రవారం జరిగిన మిస్ సౌత్ ఇండియా అందాల పోటీల్లో పోచంపల్లి ఇక్కత్ వస్త్రాల బ్రాండ్ అంబాసిడర్ రష్మి ఠాకూర్ జడ్జిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆమె చేనేత గౌను ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.
-భూదాన్‌పోచంపల్లి (భువనగిరి)



పోచంపల్లి ఇక్కత్ గౌను ధరించిన రష్మి ఠాకూర్

- మిగతా 2లో




అంచనాలు తలకిందులు

ఖరీఫ్‌లో జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల పంటలు 1,10,856 హెక్టార్లలో సాగవుతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ప్రారంభంలో వరుణుడు మురిపించడం.. రైతులు పెద్ద ఎత్తున సాగు పనులు చేపట్టడంతో తాము అనుకున్న మేరకు పంటలు సాగయ్యే అవకాశం ఉందని అధికారులు భావించారు. కానీ, వారి అంచనా తప్పింది. ముందు మురిపించిన వర్షాలు ఆ తర్వాత ముఖం చాటేయడంతో సాగు చతికిలబడింది. పత్తి మినహా ఏ పంట కూడా వ్యవసాయ శాఖ అంచనా అందుకోలేకపోయింది. మిర్చి కేవలం మూడు ఎకరాల్లో సాగు చేయగా.. సజ్జ ఊసే లేదు. వరి కూడా కేవలం మూసీ పరీవాహకంలో తప్ప.. ఆయకట్టేతర ప్రాంతంలో అంతంతమాత్రంగానే సాగు చేశారు.

జిల్లాలో భారీగా తగ్గిన సాగు విస్తీర్ణం

- పత్తి, వరి మినహా మిగతా పంటలన్నీ సగానికి తక్కువే..
- వరి.. మూసీ పరీవాహకంలోనే అధికం
- సజ్జ మాయం
- మూడెకరాల్లోనే మిర్చి సాగు
- కరువు దిశగా ఆరు మండలాలు



సాక్షి, యాదాద్రి : ఖరీఫ్ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా వివిధ పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. తీవ్ర వర్షాభావం, పడిపోయిన భూగర్భ జలాలతో రైతులు పత్తి మినహా ఏ పంటనూ వ్యవసాయ అధికారుల అంచనా మేరకు వేయలేకపోయారు. అత్యధికంగా పండించే వరి కూడా సాగులో వెనుకబడిపోయింది. వర్షాలపైనే ఆధారపడి సాగు చేసే పత్తిని మాత్రం రికార్డు స్థాయిలో సాగు చేశారు. వాణిజ్య పంట సజ్జను 110 హెక్టార్లల్లో సాగు చేస్తారని అధికారులు అంచనా వేయగా ఒక్కరూ కూడా వేయలేదు. అదే విధంగా నల్లరేగడి నేలలో సాగు చేసే మిర్చి కేవలం మూడెకరాలకే పరిమితమైంది. రాజాపేట మండలంలో ఒక ఎకరం, భువనగిరి మండలంలో రెండెకరాలు సాగు చేశారు. కందులు, జొన్న, మొక్కజొన్న పరిస్థితి దారుణంగా ఉంది. వీటిసాగు 40 శాతం కూడా దాటలేదు. మొత్తంగా

- మిగతా 2లో ▶

నేటి వీకెండ్‌లో..



ముసురుకుంది..

- జిల్లాలో మోస్తరు వర్షం
- మెట్ట పంటలకు మేలు



-2లో

సామాజిక తెలంగాణ నిర్మిస్తాం

- రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్

2019లో జరిగే ఎన్నికల్లో దళితులను, బీసీలను, మైనార్టీలను ఏకం చేసి ప్రజాస్వామ్య, సామాజిక తెలంగాణ నిర్మాణాన్ని నిర్మిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు.

యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం నిర్వహించిన ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఎమ్మెల్సీ రామచందర్‌రావుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు.
-యాదగిరిగుట్ట (ఆలేరు)



-2లో

లక్ష్మణ్‌కు నరసింహస్వామి చిత్రపటాన్ని అందజేస్తున్న పీవీ

సామాజిక తెలంగాణ నిర్మిస్తాం

- బీసీలు, దళితులు, మైనార్టీలను ఏకం చేస్తాం
- మోదీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు
- రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ఎమ్మెల్సీ రామచంద్రరావు



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

యాదగిరిగుట్ట : తెలంగాణ రాష్ట్రంలో 2019లో జరిగే ఎన్నికల్లో దళితులను, బీసీలను, మైనార్టీలను ఏకం చేసి, ప్రజాస్వామ్య, సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరి గార్డెన్‌లో శనివారం నిర్వహించిన ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి మొదటి సీఎం దళితుడేనని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామనని చెప్పిన కేసీఆర్.. మాట తప్పారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా సమైక్య రాష్ట్రంలో చట్టబద్ధత కల్పిస్తే నేటికీ కార్యరూపం దాల్చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం వినూత్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే టీఆర్ఎస్ సర్కార్ వాటి అమలులో చిత్తశుద్ధితో వ్యవహరించకుండా దాటవేస్తుందని దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వం అంబేద్కర్ జీవిత ఘట్టాలతో కూడినఅంశాలను పరిగణలోకి తీసుకొని పంచతీర్థ పేరుతో భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా ఆ ప్రాంతాలను తీర్చిదిద్దుతుందని వెల్లడించారు. స్టాండప్ ఇండియా పేరుతో చదువుకున్న దళితులకు పారిశ్రామిక వేత్తలు తీర్చిదిద్దేందుకు రుణ సదుపాయం కల్పిస్తుందన్నారు. పేద కుటుంబంలో జన్మించిన రామ్‌నాథ్‌కోవింద్‌ను రాష్ట్రపతిని చేసిన చరిత్ర బీజేపీకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ రామచందర్‌రావు, సంఘటన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్ మాట్లాడుతూ.. దళితులను ఓటు బ్యాంకుగా చూసే సంస్కృతి కాంగ్రెస్, టీఆర్ఎస్‌లది అన్నారు. రానున్న రోజుల్లో ఆ పార్టీలకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చింత సాంబమూర్తి మాట్లాడుతూ 2019లో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోసుపల్లి ప్రతాప్, మాజీ మంత్రి పుష్పలీల, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్, ఉపాధ్యక్షుడు రాఘవుల నరేందర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్శనం నాగేశ్వర్‌రావు, జిల్లా ఇన్‌చార్జి కంబ్బాలపల్లి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు రావుల సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కురాం పరమేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతిరి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బొనగిరి శ్యాంకుమార్, మండల అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్, జిల్లా నాయకులు పడిగెల ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి రాయగిరి రాజు, జిల్లా ఎకనామిక్ సెల్ కన్వీనర్ లెంకలపల్లి శ్రీనివాస్, గణేష్, గుండ్లపల్లి భిక్షపతి, బీజేవైఎం మండల అధ్యక్షుడు చిత్తర్ల కృష్ణలతో పాటు 31 జిల్లాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

మత సామరస్యం ప్రతిబింబించాలి

- గణేష్, బక్రీద్ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి
- నిమజ్జన ప్రాంతాల్లో వసతులు కల్పించాలి
- శాంతి సంఘం సమావేశంలో కలెక్టర్ అనితారామచంద్రన్


మాట్లాడుతున్న కలెక్టర్, చిత్రంలో డీసీపీ, జేసీ, పాల్గొన్న శాంతి సంఘం సభ్యులు



సాక్షి, యాదాద్రి : వినాయక చవితి, బక్రీద్ పండల్లో మత సామరస్యం ప్రతిబింబించేలా చూడాలని కలెక్టర్ అనిత రామచంద్రన్ కోరారు. డీసీపీ పీవై గిరి, జేసీ రవినాయక్, వివిధ శాఖల అధికారులతో కలిసి శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన శాంతి సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. గణేష్ ఉత్సవాల్లో భద్రతా చర్యలకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు, శోభాయాత్ర పేరుతో యువత పెడదారిపట్టకుండా చూడాలని కోరారు. జిల్లా యంత్రంగం శాంతి సంఘం సభ్యులకు సంపూర్ణ సహకారం అందిస్తుందని చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లాను మతసామరస్యానికి నిదర్శనంగా చాటి చెప్పాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా శాంతి సంఘ సభ్యులు పనిచేయాలని సూచించారు. రోడ్లు భవనాలు, ఇరిగేషన్, ఆర్‌టీఓ అధికారులు పరస్పర సహకారంతో నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇక్కడ తగినన్ని లభించకపోతే కర్నూలు తదితర ప్రాంతాల నుంచి తెప్పించాలని అధికారులకు సూచించారు. విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాల్లో తాగునీటి వసతి కల్పించాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, జనరేటర్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. గణేష్ మంటపాల నిర్వాహకులు కరెంట్ సౌకర్యం కోసం ట్రాన్స్‌కో శాఖకు రూ.500 చెల్లించి కనెక్షన్ పొందాలన్నారు. రోడ్లపై గుంతలు పూడ్చి గణేష్ శోభాయాత్రకు ఆటంకం కలగకుండా చూడాలని ఆదేశించారు. మసీదుల వద్ద బ్లూ కర్టన్స్‌వి ధిగా ఏర్పాటు చేయాలని కోరారు. డీసీపీ పీవై గిరి మాట్లాడుతూ శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉదయం 10 గంటలకు శోభాయాత్ర ప్రారంభించి రాత్రి 11 లోగా ముగిసేలా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. నిమజ్జనానికి ఉపయోగించే వాహనాలు, డ్రైవర్ల ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించాలని ఆర్‌టీఓ అధికారులను కోరారు. బెల్టు షాపులు, అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు నిఘా పెట్టి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. డివిజన్, మండల స్థాయిలో కూడా శాంతి సంఘ సమావేశాలు నిర్వహించుకుని ప్రశాంత వాతావరణంలో పండుగలు జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కోరారు.గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు డీఎన్ చారి తదితరులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో పండుగలు జరుపుకుంటామని , పోలీసు యంత్రంగం కూడా ఫ్రెండ్లీ పోలీసు వాతావరణం కల్పించాలన్నారు. కరెంటు తీగలను సరిచేయాలని, బెల్టు షాపులు మూయించాలని పలువురు సభ్యులు సూచించారు. సమావేశంలో జేసీ.రవి, డీఆర్‌డీఓ మహేందర్‌రెడ్డి, చౌటుప్పల్ ఆర్డీఓ సూరజ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంచనాలు తలకిందులు..

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో అన్ని రకాల పంటలు 11,0856 హెక్టార్లలో సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేయగా కేవలం 90,224 హెక్టార్లలో వేశారు. 6 మండలాల్లో కరువు ఛాయలు కనిపిస్తున్నాయి. మూసీ ఆయకట్టులోని అంచనాలను మించిన వరి సాగు

వరి విషయానికొస్తే మూసీ పరివాహక ప్రాంతాలైన బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ మండలాల్లోనే వ్యవసాయ అధికారుల అంచనాకు మించి సాగు చేశారు. మిగతా అన్ని మండలాల్లో భారీ తగ్గింది. సంస్థాన్ నారాయణపురం మండలంలో కేవలం 101హెక్టార్లల్లో వేశారు.

పత్తి సాగు మండలాల వారీగా..

బీబీనగర్‌లో అత్యల్పంగా 46 హెక్టార్లు, బొమ్మలరామారంలో 76 హెక్టార్లు, సంస్థాన్ నారాయణపురంలో 10,450 హెక్టార్లు, వలిగొండ మండలంలో 7,200 హెక్టార్లలో సాగు చేశారు.

సాధారణ వర్షపాతం నమోదుకాని మండలాలు

యాదగిరిగుట్ట, బొమ్మలరామారం, అడ్డగూడూరు, తుర్కపల్లి, ఆలేరు, మోటకొండూర్ మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాలేదు. జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి తీవ్ర వర్షాభావిత మండలాల జాబితా సమర్పించింది.

వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం(హెక్టార్లలో)..

పంట	అంచనా	సాగు విస్తీర్ణం
వరి	30,809	26,509
పత్తి	53,923	57,527
జొన్న	1,552	827
సజ్జలు	110	0
మొక్కజొన్న	2,605	1,538
పెసర్లు	615	193
కందులు	5,399	3,282
మిరప	93	03
ఇతర పంటలు	5,387	194
వేరుశనగ	105	20
మొత్తం	11,0856	90,224

'రైతే బాహుబలి' దృశ్య గీతానికి అవార్డు


ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న రైతే బాహుబలి బృందం

భూదాన్‌పోచంపల్లి : ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి స్వరపర్చిన బాహుబలి–2 చిత్రంలోని దండాలయ్యా పాట స్ఫూర్తితో పోచంపల్లి మండల పరిసర ప్రాంతాల్లో కీర్తిరెడ్డి క్రియేషన్స్ బ్యానర్‌పై చిత్రీకరించిన 'రైతే బాహుబలి' దృశ్య గీతానికి అవార్డు దక్కింది. రైతే బాహుబలి దృశ్య గీత బృందం ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ చేతుల మీదుగా విజయ పురస్కార అవార్డు అందుకున్నట్లు దర్శకుడు పీసీ ఆదిత్య, నిర్మాత రావుల మోహన్‌రెడ్డి శనివారం తెలిపారు. దేశానికి వెన్నెముఖ అయిన రైతును కీర్తిస్తూ పాటను చిత్రీకరించినట్లు చెప్పారు. ఈ పాటను తిలకించిన కేజ్రీవాల్ తమను ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు. హిందీలో కూడా అనువదించాలని ఆయన సూచించారని తెలిపారు. ఆయన కోరిక మేరకు హిందీలో అనువదించి రైతులకు అంకితమిస్తామని ప్రకటించారు. జాతీయ స్థాయిలో అవార్డు తీసుకోవడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. వీరిలో సినిమాటోగ్రఫీ ఎం.అరవిందరెడ్డి ఉన్నారు.

'ముసురు'కుంది..

సాక్షి, యాదాద్రి : అల్పపీడన ద్రోణి ప్రభావంతో జిల్లాలో ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నప్పటికీ పెద్దగా ప్రయోజనం చేకూరడం లేదు. మోస్తరు నుంచి భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించినప్పటికీ ముసురు తప్ప పెద్ద వర్షం కురువలేదు.

మెట్ట పంటలకు ప్రయోజనం

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల మెట్ట పంటలకు మేలు చేకూరనుంది. సీజన్ ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా చెప్పుకోదగిన వర్షాలు కురువకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు.

వర్షపాతం (మి.మీలో)..

మండలం	వర్షపాతం
పోచంపల్లి	6.4
రామన్నపేట	5.2
మోత్కూర్	4.8
చౌటుప్పల్	3.4
నారాయణపురం	3.2
వలిగొండ	3.2
ఆలేరు	3.0
రాజపేట	5.2
భువనగిరి	2.6
యాదగిరిగుట్ట	2.2
బి.రామారం	2.0
బీబీనగర్	1.2

నేడు ఉప ముఖ్యమంత్రి కడియం రాక

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదివారం సర్వేల్‌కు రానున్నారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు.

అందాల పోటీల్లో పోచంపల్లి ఇక్కత్..



కేరళలో జరిగిన మిస్ సౌత్ ఇండియా అందాల పోటీల్లో చేనేత గౌను ధరించి పాల్గొన్న పోచంపల్లి ఇక్కత్ బ్రాండ్ అంబాసిడర్ రష్మి ఠాకూర్

భూదాన్‌పోచంపల్లి : కేరళలో శుక్రవారం జరిగిన దక్షిణ భారతదేశ అందాల పోటీల్లో పోచంపల్లి ఇక్కత్ బ్రాండ్ అంబాసిడర్, మిస్ ఇండియా ఇంటర్నేషనల్ రష్మి ఠాకూర్ జడ్జిగా పాల్గొన్నారు. పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలను అంతర్జాతీయ వేదికల్లో ప్రమోట్ చేసేందుకు ఆమె పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్‌లో తయారైన చేనేత వస్త్రాల్లో భాగంగా ప్రముఖ డిజైనర్ తనూజ నిమ్మగడ్డ రూపొందించిన గౌను ధరించారు. పోచంపల్లి ఇక్కత్‌కు మరింత ప్రాచుర్యం కల్పించి, కార్మికులకు ఉపాధి పెంచడమే తమ ధ్యేయమని ఆమె పేర్కొన్నట్లు హ్యాండ్లూమ్ పార్క్ డైరెక్టర్ భారత లవకుమార్ తెలిపారు.

అనుమానంతోనే హత్య

- తన భార్యతో సఖ్యతగా ఉంటున్నాడనే నెపంతో ఘాతుకం
- వీడిన యువకుడి హత్య కేసు మిస్టరీ
- ఇద్దరు నిందితుల అరెస్ట్

మర్రిగూడ:

అనుమానం పెనుభూతమైంది.. స్నేహం ముసుగులో తన భార్యతో సఖ్యతగా మెలుగుతున్నాడన్న అనుమానంతోనే స్నేహితుడే ఘాతుకానికి ఒడిగట్టాడని పోలీసుల విచారణలో తేలింది. నాంపల్లి మండలంలో ఇటీవల చోటు చేసుకున్న హత్యోదంతాన్ని పోలీసులు ఛేదించారు. శనివారం నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ బాలగంగిరెడ్డి అరెస్ట్ చేసిన నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టి కేసు వివరాలు వెల్లడించారు.





వివరాలు వెల్లడిస్తున్న సీఐ బాలగంగిరెడ్డి(ఇన్‌సెట్‌లో) గొడ్డలి

మర్రిగూడ మండలం ముస్టిపల్లి గ్రామానికి చెందిన ముస్టిపల్లి శ్రీనుకు ఆరేళ్ల క్రితం మర్రిగూడ మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన అలివేలుతో వివాహం జరిగింది. ఇదే గ్రామానికి చెందిన మునిమాలపు మహేందర్‌రెడ్డి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.ముస్టిపల్లి శ్రీను అత్తగారు ఊరు శివన్నగూడ కావడంతో ఈ గ్రామానికి వచ్చి పోయే సందర్భంలో ఆటోడ్రైవర్ మహేందర్‌రెడ్డితో స్నేహం ఏర్పడింది.

ఎలాగైనా అంతమొందించాలని..

స్నేహం ముసుగులో తన భార్యతోనే మహేందర్‌రెడ్డి వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడని శ్రీను అనుమానించాడు. దీంతో అతడిని ఎలాగైనా అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు. కాసేపటికే మహేందర్‌రెడ్డికి ఫోన్ చేసి తాను వచ్చే వరకు లేట్ అవుతుందని ఇంట్లోనే పడుకోమని నమ్మబలికాడు. అయితే 11 గంటల తర్వాత మహేందర్‌రెడ్డి నిద్రలోకి జారుకున్న తర్వాత శ్రీను ఇంటికి వచ్చాడు. పక్కనే ఉన్న గొడ్డలితో మహేందర్‌రెడ్డిని విచక్షణారహితంగా నరికి చంపాడు.

సర్పంచ్ ద్వారా..

మహేందర్‌రెడ్డి ఆటో కిరాయికి వచ్చి ఎక్కడి నుంచి ఎక్కడికి పోయారు అనే కోణంలో పోలీసులు ఫోన్ కాల్స్‌లిస్ట్‌ను ఆరా తీశారు. చివరి సారి శ్రీనుకు ఫోన్ రావడంతో అతడిని అనుమానించారు. అతడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయగా చివరికి శనివారం ముస్టిపల్లి గ్రామ సర్పంచ్ ద్వార పోలీసులకు లొంగిపోయారని సీఐ వివరించారు. నిందితులను దేవరకొండ కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ఐ యాలాద్రి, ఏఎస్ఐ పీ.దీవంతరావు. సిబ్బంది రవి, శ్రీనువాసరాజు, సత్యానారాయణరెడ్డి ఉన్నారు.

నిద్రలో ఉండగా..

మహేందర్‌రెడ్డి ఈనెల12 మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామం నుంచి కొండమల్లేపల్లికి ఆటో కిరాయికి పోయాడు. అనంతరం కొండమల్లేపల్లి నుంచి వస్తూ ముస్టిపల్లి గ్రామానికి రాగానే శ్రీనుకు ఫోన్ చేశాడు. ఇద్దరూ కలిసి శ్రీను ఇంటి వద్దనే మద్యం సేవించారు. అయితే శ్రీను ఒక్కడే సమీపంలో జరుగుతున్న ఓ శుభకార్యానికి వెళ్లాడు. ఆ సమయంలో మహేందర్‌రెడ్డి ఇంట్లోనే ఉన్నాడు. కాగా శ్రీను ఫంక్షన్ నుంచి ఇంటికి రాక ఆ సమయంలో మహేందర్‌రెడ్డి అతడి భార్యతో సఖ్యతగా మెలుగుతున్న దృశ్యాన్ని చూసి తట్టుకోలేకపోయాడు. వెంటనే వారి కంట పడకుండా అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

బయటపడుతుందని..

మహేందర్‌రెడ్డి మృతిచెందిన అనంతరం శ్రీనుకు మృతదేహాన్నిఏం చేయాలి ? ఎక్కడా వేయాలి ? తెలియక పోవడంతో తన స్నేహితుడైన బుషిపాక వెంకటయ్యను సంప్రదించాడు.తన ఇంటి వద్ద పని ఉందంటూ తీసుకువచ్చాడు. మంచంపై మృతదేహం ఉండే వరకు వెంకటయ్య తిరిగి పోతుడుంగా శ్రీను అతడిని బతిమిలాడాడు. అనంతరం ఇద్దరూ కలిసి మృతదేహాన్ని మహేందర్‌రెడ్డి ఆటోలోనే తీసుకువచ్చి నాంపల్లి మండలం తుంగపహాడ్ వద్ద పడవేసి పోయారు.ఆ గ్రామ వీఆర్ఓ శ్రీనివాస్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి



మిర్యాలగూడ రూరల్ : అనారోగ్య కారణాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందాడు. వివరాలు.. మండలం పరిధిలోని వెంకటాద్రిపాలెం శివారు టీక్యాతండా ఎఫ్‌సీఐ గోదామ్ మధ్య శనివారం అపస్మారక స్థితిలో వృద్ధుడు పడి ఉండగా స్థానికులు గమనించారు. వారు 108 వాహనానికి ఫోన్ చేసి అతడిని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడని రూరల్ ఎస్సై కుంట శ్రీకాంత్ తెలిపారు.

విద్యుదాఘాతంతో మహిళ..



మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

తుంగతుర్తి: విద్యుదాఘాతంతో ఓ మహిళ చెందింది. ఈ ఘటన బండరామారంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం....మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన జటంగి ఉప్పలమ్మ(45) రోజువారీ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ బావి వద్దకు వెళ్లింది. వ్యవసాయపనులు చేస్తున్న క్రమంలో ఆమెకు దాహం వేయగా బోరుమోటరు వద్ద మంచినీళ్లు తాగడానికి వెళ్లి బోరు పైపును పట్టుకుంది. ఆ పైపునకు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతి చెందింది. మృతిరాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తుంగతుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయం చేయాలని మృతదేహంతో ఆందోళన



సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న మృతురాలి బంధువులు

చివ్వెంల (సూర్యాపేట) : మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ బంధువులు ఆందోళన చేశారు. ఈ సంఘటన మండలలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామ శివారులోని 420 కేవీ సబ్‌స్టేషన్ ఎదుట శనివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మండల కేంద్రంలో సబస్టేషన్‌కు సంబంధించిన టాటా సుమో వాహనం ఢీకొనడంతో స్థానికురాలు ఇరిగి ప్రశాంతి మృతి చెందింది. దీంతో మృతురాలి బంధువులు డ్రైవర్‌పై చర్యలు తీసుకుని చనిపోయిన మహిళ కుటుంబానికి తగిన న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. అదే వాహనంలో మృతదేహాన్ని ఉంచి సుమారు గంట సేపు ఆందోళన చేశారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని సంబంధిత వాహన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని తగిన న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ రాష్ట్ర నాయకుడు కనుకుంట్ల వెంకన్న, నవిలే లింగరాజు, పొకల మధుసూదన్, నాగరాజు, వెంకన్న, రాము, ఉపేందర్, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కొండమల్లేపల్లి : మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పాత ఊరులో నివాసం ఉంటున్న జాగటి చంద్రమౌళి(28)కి చందంపేట మండలానికి చెందిన సునితతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. ఈ క్రమంలో తరచూ భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే శుక్రవారం సైతం దంపతుల మధ్య తగువు జరిగింది. దీంతో భార్య తన పుట్టింటికి వెళ్లడంతో మనస్తాపానికి గురైన చంద్రమౌళి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

విజిలెన్స్ అధికారుల దాడులు

- 19 సబ్సిడీ, 6 చిన్న సిలిండర్ల పట్టివేత
- 4 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం
- ఇద్దరిపై 6ఏ కేసు



స్వాధీనం చేసుకున్న సిలిండర్లు

చౌటుప్పల్ : మండలంలోని లక్కారం గ్రామంలో సివిల్‌సప్లయ్ విజిలెన్స్ అధికారులు శనివారం పెద్ద ఎత్తున సబ్సిడీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమ పద్ధతుల్లో సబ్సిడీ సిలిండర్లను అమ్ముతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న అధికారులు ఆకస్మికంగా దాడులు చేశారు. అందులో భాగంగా గ్రామంలోని అండర్‌పాస్ సమీపంలో ఉన్న సూరిశెట్టి శ్రీధర్ ఇంట్లో దాడులు చేయగా 17 సిలిండర్లు లభించాయి. వీటి నుంచి ఇతర చిన్న సిలిండర్లల్లో నింపి అధిక దరలకు అమ్ముతున్నాడు. సబ్సిడీ సిలిండర్లతోపాటు ఇతని వద్ద చిన్న సిలిండర్లు, పంపింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా సమీపంలో ఉన్న దాచేపల్లి రఘురాములు ఇంట్లో సోదాలు చేయగా 2 సబ్సిడీ సిలిండర్లు, 6 చిన్న సిలిండర్లు లభించాయి. అదేవిధంగా 4 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరిపై 6ఏ కింద కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ సీఐ చరమందరాజు, ఎస్ఐ గౌస్, డీటీ ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

చిట్యాల: గుర్తుతెలియని వ్యక్తులు తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన చిట్యాల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర హిల్ కాలనీలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీలోని పి.జోసఫ్ శుక్రవారం నల్లగొండలోని తన బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి వెళ్లారు. తిరిగి శనివారం ఉదయం తన ఇంటికి రాగానే తాళం విరగొట్టి ఉంది. అనంతరం ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో ఉంచిన బంగారు చెవి కమ్మలు, యాభై తులాల విలువ గల మూడు జతల వెండి పట్టీలు కనిపించలేదు. రూ.40 వేల నగదు కూడా కనిపించకపోవడంతో చోరీ జరిగిందని భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు.



మర్యాలలో..

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన ప్యారారం కృష్ణ శుక్రవారం తన కుటుంబ సభ్యులతో ఊరికి వెళ్లాడు.తిరిగి శనివారం ఉదయం ఇంటికి రాగా తలుపులు తీసి ఉన్నాయి. బీరువా తెలిచి చిందర వందరగా ఉండడంతో తన ఇంట్లో చోరి జరిగిందని గమనించాడు.55 వేల నగదు, 10 గ్రాముల బంగారు ఆభరణాలు, 20 తులాల కాళ్ల కడియాలు చోరీకి గురైనట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఎస్ఐ వెంకటేష్ తన సిబ్బందితో సంఘటన స్థలాన్ని చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించాడు. క్లూస్ టీం సబ్బంది, డాగ్ స్కాడ్‌తో పలు ప్రదేశాల్లో తిరిగి వివరాలు సేకరించారు.



వివరాలు సేకరిస్తున్న క్లూస్ టీం

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

నల్లగొండ / గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

28.6°/24.0° (28.2°/23.4°)

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్




హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



యాదాద్రి సమాచారం

- ఉదయం 3 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 3 గంటల నుంచి 3 : 30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 3 : 30 గంటల నుంచి 4 : 00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 4 : 00 గంటల నుంచి 5 : 00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 5 : 00 గంటల నుంచి 6 : 15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 6 :15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12 : 00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12 : 30 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7 : 00 గంటల నుంచి రాత్రి 8 :15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8 :15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు,
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ధ్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు :** ఉదయం 8 : 30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం, 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



మాట్లాడుతున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

చివ్వెంల(సూర్యాపేట) : బ్రాహ్మణుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్‌పల్లి గ్రామ శివారులో రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న విప్రహిత బ్రాహ్మణ సదనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ తర్వాత సూర్యాపేటలో బ్రాహ్మణ సదనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందులో శాశ్వత కల్యాణ మండపం, హాస్టల్, పీఠాధిపతులు వచ్చినప్పుడు ప్రవచనాలు చేసుకునేందుకు ప్రత్యేక మందిరాలు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి ఎకరం స్థలం విరాళంగా ఇచ్చిన దాత డాక్టర్ ఎ.రామయ్య దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.వి.రమణాచారి, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ పురాణం సతీష్, కలెక్టర్ కె.సురేంద్రమోహన్ పాల్గొన్నారు.

అన్నివర్గాలను ఆదరిస్తున్న ప్రభుత్వం

భానుపురి(సూర్యాపేట) : తెలంగాణలోని అన్నివర్గాల సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని సూర్యాపేట ఫంక్షన్ హాల్‌లో బ్రహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కేవీ.రమణాచారి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనే 2003లో జరిగిన గోదావరి పుష్కరాల్లో తెలంగాణ బ్రహ్మణులకు, ఆలయాల పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపిన వివక్షతను కేసీఆర్ గుర్తించారన్నారు. బ్రహ్మణులంటే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విశిష్ట గౌరవం ఉందని, అందులోభాగంగానే బ్రహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఏర్పాటు చేసి రూ.100 కోట్ల నిధులను కేటాయించారన్నారు. బ్రహ్మణ కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సంకల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంల్లో కలెక్టర్ సురేంద్రమోహన్, మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బ్రహ్మణ సంక్షేమ పరిషత్తు సభ్యులు అష్టకాల రాంమోహన్, చకిలం అనిల్‌కుమార్, గోపాల్‌శర్మ, బి.శేషగిరిరావు, సుమలతశర్మ, సువర్ణసులోచన, ఎం.వెంకటరమణశర్మ, చీఫ్ ఇంజనీర్ విశ్వనాథం, సీఈవో చంద్రమోహన్, ఆర్డీఓ మోహన్‌రావు పాల్గొన్నారు.

తెలంగాణ ..బహుజనవర్గాలకు స్వర్ణయుగం



వసతిగృహంలో భోజనాన్ని పరిశీలిస్తున్న గౌరీశంకర్

కోదాడ: బహుజన వర్గాలకు తెలంగాణ రాష్ట్రం స్వర్ణయుగం లాంటిదని బీసీ కమిషన్ రాష్ట్ర సభ్యుడు జూలూరి గౌరీశంకర్ అన్నారు. శనివారం కోదాడలోని బీసీ బాలికల హాస్టల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న 52 శాతం బీసీ కులాల అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టేందుకు, వారి జీవన స్థితిగతులు మార్చేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక కసరత్తు ప్రారంభించారని తెలిపారు. దానిలో భాగంగానే రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 85 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు.అదే విధంగా ముస్లిం రిజర్వేషన్‌ను 12 శాతం, ఎస్సీ రిజర్వేషన్‌ను 18 నుంచి 19కి, ఎస్టీ రిజర్వేషన్‌ను 8నుంచి 10 శాతం పెంచేందుకు సీఎం ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 113 బీసీ కులాల్లో 10 లోపు మాత్రమే బలంగా ఉన్నట్లు మిగిలిన కులాలను కూడా అభివృద్ధి చేసేందుకే బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.

విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

అంతకు ముందు ఆయన బీసీ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు కేవలం చదుకే పరిమితం కాకుండా సమాజంపై అవగాహన పెంచుకోవాలని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థం కాకపోతే తిరిగి అడగాలని, సమాజంలో జరిగే అవినీతి, అన్యాయలపై ప్రశ్నించే తత్త్వం అలవార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి పి.నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సీహెచ్.మాధవరెడ్డి, వార్డె జీజ్చి శ్రీనివాసరెడ్డి, అనంతరామయ్య, డాక్టర్ బ్రహ్మం, వెలిశాల రాణాప్రతాప్ పాల్గొన్నారు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	131	152

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూ వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.


మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.


మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు





వార్డులు :
30



భువనగిరి 9949236458, బొమ్మల రామారం 9010009439, బీబీనగర్ 9948977955, వలిగొండ 9705346245,
భువనగిరి టౌన్ 9676872383, భువనగిరి అర్బన్ 9705741485, తుర్కపల్లి 9010199172, భూదాన్‌పోచంపల్లి 9705346242

PUBLIC DEMOND

మట్టి పోయించాలి



భువనగిరి ఏరియా ఆస్పత్రి అవరణలో సీసీ రోడ్డు వేసి పక్కన మట్టి పోయలేదు. దీంతో ఆస్పత్రికి వచ్చే వారు వాహనాలను పార్కింగ్ చేసేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మట్టి వేసి చదును చేస్తే వాహనాలను పార్కింగ్ చేసేందుకు అనువుగా ఉంటుంది. తక్షణమే మట్టి పోయించాలి. **-రాజు**

గ్రామంలోనే నిర్వహించాలి



బస్వాపురం రిజర్వాయర్ భూసేకరణ కోసం ఈ నెల 22న చేపట్టనున్న ప్రజాభిప్రాయ సేకరణ రాయిగిరిలో కాకుండా బస్వాపురంలో నిర్వహించాలి. ప్రజాభిప్రాయ సేకరణ ఎక్కడో చేయడం వల్ల బాధిత గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకునే వీలుండదు. ముంపునకు గురవుతున్న గ్రామంలోనే నిర్వహించాలి. **- రావుల నందు**

గుంతలను పూడ్చాలి



భువనగిరి పట్టణంలో రోడ్డు వెంట ఉన్న గుంతలకు పూడ్చాలి. వర్షాలు పడుతుండడంతో వాహనదారులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వాటిలో వర్షపు నీరు కాకుండా మురుగు నీరు చేరి దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు, ఈగలకు ఆవాసాలుగా మారుతున్నాయి. వెంటనే మరమ్మతులు చేయాలి. **-అఖిల్**

నారు వేయడం, కలుపు తీయడం, శుభకార్యాల్లో కూరగాయలు కోయడం, వంటలు చేయడం, హమాలీ, మేస్త్రీ.. ఇలా రకరకాల పనులకు కూలీలు కావాలా.. అయితే భువనగిరి పట్టణంలోని జగదేవ్‌పూర్ చౌరస్తాకు వెళ్లాల్సిందే. ఉదయం 8 నుంచి 9.30గంటల వరకు ఈ ప్రాంతం కూలీలతో కిటకిటలాడుతోంది. 20 ఏళ్లుగా ఈ చౌరస్తా కూలీలకు పెట్టింది పేరుగా మారిందంటే అతిశయోక్తి కాదు.

కూలీలకు కేరాఫ్ జగదేవ్‌పూర్ చౌరస్తా



భువనగిరి :

జగదేవ్‌పూర్ చౌరస్తా .. భువనగిరి పట్టణంలోని ఈ ప్రాంతం పేరు వినగానే ప్రతి ఒక్కరికీ గుర్తుకొస్తుంది కూలీలకు అడ్డా అని. ఏపని చేయడానికైనా సిద్ధంగా ఉండే కూలీలు ఇక్కడ దొరుకుతుంటారు. భువనగిరితో పాటు బొమ్మలరా మారం, తుర్కపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల నుంచి కూలీలు కూలీలు పెద్ద సంఖ్యలో జగదేవ్‌పూర్ చౌరస్తా వద్దకు పొద్దున్నే చేరుకుంటారు. ప్రధానంగా రుస్తాపూర్, వాసాలమర్రి, ముల్కలపల్లి, పెద్దతండా, సంగ్యాతండా, మాదాపూర్, వెంకటాపురం గ్రామాల నుంచి ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. తిరిగి సాయంత్రం స్వగ్రామాలకు వెళ్లిపోతారు.

పురుషులకు రూ.500, మహిళలకు రూ.250 నుంచి రూ.300 వరకు కూలి..

జగదేవ్‌పూర్ చౌరస్తాకు వచ్చు కూలీలు వివిధ పనులకు వెళ్తుంటారు. నారు వేయుట, కలుపు తీయడం, శుభకార్యాల్లో కూరగాయలు కోయడం, హమాలీ, మేస్త్రీ, వంటలు చేయడం వంటి వివిధ రకాల పనులు చేసేందుకు వెళ్తుంటారు. ఇందుకు గాను పురుషులకు రూ.500, స్త్రీలకు రూ.250 నుంచి రూ.300 వరకు కూలి తీసుకుంటారు.

ఐదేళ్ల నుంచి చౌరస్తాకు వస్తున్నా..



మా ఊర్లో పని దొరకక ఉపాధి కోసం ప్రతి రోజూ పొద్దున్నే జగదేవ్‌పూర్ చౌరస్తా వద్దకు వస్తుంటాను. పని ఉన్న వారు తమను తీసుకెళ్తుంటారు. రోజుకు సుమారు రూ.500 వరకు సంపాదిస్తాను. సాయంత్రం తిరిగి స్వగ్రామానికి వెళ్తాను. ఒక్కో రోజు కూలి దొరకదు. **- వీరయ్య, ముల్కలపల్లి, తుర్కపల్లి మండలం**

కూలి కోసం వస్తుంటాను



మా గ్రామాల్లో పనులు అంతగా దొరకవు. భువనగిరికి వచ్చినట్లయితే రకరకాల పనులు దొరుకుతుంటాయి. అందుకే మూడు సంవత్సరాల నుంచి పని కోసం భువనగిరి వస్తుంటాను. ఇక్కడి నుంచి భువనగిరితోపాటు పరిసర ప్రాంతాలకు పనుల కోసం తీసుకువెళ్లే వారి వెంట వెళ్తుంటాను.

-శివ, రుస్తాపూర్, తుర్కపల్లి మండలం

తీన్మార్‌కు క్రేజ్



తీన్మార్ బ్యాండ్ కొడుతున్న యువకులు

తీన్మార్.. ప్రస్తుతం ఏ శుభ కార్యమైనా ఇది లేకుండా ఉండదేమో. ఉత్సవాలకు, రాజకీయ కార్యక్రమాలు, విజయోత్సాహ ర్యాలీల్లో తీన్మార్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అంతే కాకుండా యువతకు ఉపాధినిస్తోంది. లేటేస్టుగా వచ్చిన కొత్త రకం తీన్మార్ బ్యాండ్‌కు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. **- భువనగిరి అర్బన్**

నయా టెక్నాలజీ

ప్రజల అభిరుచులకు అనుగుణంగా మార్కెట్‌లలోకి వివిధ డిజైన్లలో గడియారాలు వస్తున్నాయి. ఇందులో భాగంగా అజెంత్ కంపెనీకి చెందిన ఇటీవల తయారు చేసిన ఓ న్యూ మొడల్ వాచ్ విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ వాచ్‌లో 6 ట్రేడిషనల్, 6 క్లాసిక్ మరియు 6 ఎక్స్‌మస్ సాంగ్స్ రావడం, తిరిగే బొమ్మ, ఎల్ఈడీ లైట్లు, స్వారోస్‌కి డైమాండ్స్ ఉండడం దీని ప్రత్యేకత. ప్రస్తుతం దీని విలువ రూ.35వేలు. అంతర్జాతీయ టెక్నాలజీతో దీన్ని రూపొందించారు. **-భువనగిరి**



అధునాతన టెక్నాలజీతో తయారు చేసిన వాచ్

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

ఎంజీయూ (నల్లగొండ రూరల్) : యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ, బీపీఈడీ సెమిస్టర్ పరీక్షలను యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఆకుల రవి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని ఎన్జీ కాలేజీ, మహిళా డిగ్రీ కాలేజీలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అభ్యర్థులకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

R/E WATNED

■ **WANTED 10 to 100 Acres of Lands** Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]

FLAT FOR SALE

■ **2BHK** ఫ్లాట్స్ అమ్మబడును. Ready to Occupy శివసాయి ఎన్క్లేవ్, సాయినగర్, Near Dvk Road Bus Stop, నల్లగొండ సంప్ర।। వై.కోటిరెడ్డి. సెల్ : 7893157582 [Y-410942]

■ Nalgonda 1. 3FLS Bldg 7600 Sft Padmavathi Cly 2. 2250 Sq Yds FCI Rd BTS For Schools, Function Hall etc. 3. Other Plots 4. 530 Sq Yds House 4 Rds, 5. 6½ AC Land Nlg Town. Cell: 9515364280 [YA-10105]

HOUSE FOR SALE

■ **Shamirpet 2 BHK House for Sale** Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 8897738975, 9505666778. [H-693348]

PLOT FOR SALE

■ **Medchal HMDA Prime Villa Plots NH-44** Facing Venture Gated Community all Amenities Direct Access to Medchal Rly. Stn. Spot Reg. 70% Loan. 9963584000, 9959392345. [H-693483]

Education

■ **మదీన & నవభారత్ హిందీ పండిట్** కళాశాల, కర్నూలు. 2017-2018 బ్యాచ్ హిందీ పండిట్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. Note : మధ్యవర్తులను నమ్మవద్దు. సెల్: 88855 05185, 96426 57140 [L-598016]

■ **డైరెక్ట్:** 10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597393]

■ **బ్యాచిలర్ ఆఫ్ ఎలక్ట్రో హోమియోపతి** మెడిసిన్ & సర్జరీ, డిప్లమా కోర్సులలో డైరెక్ట్ అడ్మిషన్లు కలవు. Q: Inter, SSC & RMPలు అర్హులు. వివరాలకు సంప్ర।। నోబుల్ ఎలక్ట్రో హోమియోపతి కళాశాల DEO ఆఫీస్ వెనుక, నల్లగొండ. సెల్ : 8341354564 [Y-461312]

Services

■ **శ్రీగంధం మొక్కలు** 1 ఎకరంలో నాటండి 10 సం।।రాలలో కోటీశ్వర్లుకండి. నిమ్మ, బత్తాయి, మామిడి మొక్కలకై సంప్రదించండి. సంప్ర।। సెల్ : 8919886783 [Y-410946]

COMPUTERS

BUSINESS OFFER

■ **శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్:** తక్కువ పెట్టుబడి, మంచి ఆదాయం, మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఉచితం. మిషన్‌కు 5 సం।।ల వారంటీ కలదు. Ph: 81068 82011 [G-597397]

■ **నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్** పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర।। రేవతి - 91339 44327 & 91339 39828. [R-173]

■ **మా వ్యాపారానికి వృద్ధి కొరకు పెట్టుబడి దారులు** కావలెను.ఒక ఎకరము భూమి సెక్యూరిటీగా అగ్రిమెంట్, పోస్ట్‌డెటెడ్ చెక్‌లు ఇవ్వబడును. 9948213456/ 9133558833 [H-693347]

■ **తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు** చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■ **ఇంట్లో ఉంటూ ఎలాంటి మెషినరీ** లేకుండా LCD గార్స్ తయారీ, తయారైనవి మేమే కొంటాం నెలకు అధిక సంపాదన. సంప్ర: 9502206994, 7993097969. [H-693424]

■ **శ్రీనివాస క్యాండిల్స్** నల్లగొండ కొవ్వొత్తుల తయారీ ద్వారా రోజుకు 700/- సంపాదించుకోండి అచ్చు, మైనం మేమే అమ్ముతాం తయారైన క్యాండిల్స్ మేమే కొంటాం సెల్: 73374 72363 [Y-410945]

■ **Learn & Earn in Commodity,** Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V- 360]

వరుడు కావలెను

■ పద్మశాలి 32 Yrs., Hight 5.2, M.Sc B.Ed Red కలర్ వధువుకు Software వరుడు కావలెను. పి. ప్రభాకర్ సంప్ర।। 9912981290 [Y-410944]

Wanted

■ **మోత్కూర్, తుంగతుర్తి నూతనకల్ శాలిగౌరారం,** తిరుమలగిరిలలో ఏర్పాటు చేసే మా కంపెనీ ఆఫీసుల్లో జాబ్ చేయుటకు 10th, ఇంటర్ చదివిన 25 సం।।లలోపు 28 మంది కావలెను. నో ఫీజ్. ✆ 96663 42871 [B-1193]

■ **TVS ఆటో షోరూం** నందు, నల్లగొండ, మిర్యాలగూడ లో మేనేజర్, టీం లీడర్, ఎగ్జిక్యూటీవ్స్ గా పనిచేయుటకు కావలెను. అకౌంటెంట్ మిర్యాలగూడలో కావలెను. సంప్ర।। 91000 23676, 8099499960, mardatacenter@gmail.com [Y-461275]

■ **వికలాంగులకు మాత్రమే. రండి కోర్స్ పూర్తి చే**యండి. జాబ్‌తో వెళ్ళండి A: 18-35, Q: 10th & Above@Grow Dr.Reddy Foundation క్లాక్ టవర్ Sec'bad.Ph: 9000714503/ 9177787042 [H-693520]

■ **పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరు లో** ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ **హైదరాబాద్‌లో PNSపెస్ట్ కంట్రోల్‌లో** Maleహెల్పర్స్ బైక్ డ్రైవింగ్ వచ్చిన వారు కావలెను. అ: 10th పాస్/ ఫెయిల్. వయస్సు: 20-28 సం।।లు. మంచి జీతం,వసతి+ భోజనం కలదు. ఫోన్: 7095362794. [H-693777]

■ **ప్రముఖ లిమిటెడ్ కం।।లో హెల్త్ బ్యూటీ** జనరల్ ప్రొడక్ట్‌ను డైరెక్ట్ మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ డీలర్స్ కావలెను. Hyd. ఫోన్: 9618835416. [H-595657]

■ **స్టైఇన్ హోటల్** నందు పనిచేయుటకు క్లీనింగ్ లేడీస్, హౌస్ కీపింగ్ & సర్వీస్ బాయ్స్ వెంటనే కావలెను. సంప్ర।। సెల్ : 9494924000, 08682-222234 [Y-461394]

■ Required MBA Faculty, Experienced Scholorship Incharge Tally Operators, AO & Lady Wardens Mina Engg.College Mlg. 9848207323, 8498095074 [Y-461276]

■ **నల్లగొండ లో** ప్రముఖ కంపెనీకై ''మేనేజ్‌మెంట్ స్టాఫ్'' కావలెను. Part / Full Time, Male/Female, Age : 30-65, Q : 10th & Above. House Wife's, Retd. ఉద్యోగులకు ప్రాధాన్యత. Cont : 8978670279 [YA-1017]

■ **నెలకి 20 వేల జీతంతో బిజినెస్** ఎగ్జిక్యూటివ్స్‌గా జిల్లాల వారీగా చేయగోరు వారు వివరములకు సంప్ర।। ఫోన్:7396713998 [HA-693929]

■ **నల్లగొండ లోని నోబుల్ హాస్పిటల్ లో** పనిచేయుటకు స్టాఫ్ నర్స్ (GNM / BSc Nursing) టెక్నీషియన్ మరియు ఆయాలు కావలెను. Cell : 7036317703, 9912444599 [YA-1026]

■ **నల్లగొండ లోని రెన్సీ రెస్టారెంట్ లో** పనిచేయుటకు, తందూరి మాస్టర్, ఆల్‌రౌండ్ మాస్టర్, సౌతిండియన్ మాస్టర్, మరియు వాచ్‌మెన్ కావలెను. సంప్ర।। 9052566638 [YA-1019]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

22న రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలు

ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ :

రాజా బహుద్దూర్ కోత్వాల్ వెంకటరామారెడ్డి జయంతి సందర్భంగా ఈ నెల 22న రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలు ప్రారంభించ నున్నట్లు ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బాక నర్సింహారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. జయంతి వేడుకలను పురస్కరించకుని వెంకటరామారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీకి సీఎం కేసీఆర్ పది ఎకరాల స్థలాన్ని కేటాయించారని చెప్పారు. ఈ స్థలంలోనే సీఎం చేతుల మీదుగా ఈ నెల 22న నూతన భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. పది ఎకరాల స్థలంలో తొలి విడత రూ.10 కోట్లతో కన్వెన్షన్ సెంటర్, వృత్తి విద్యా శిక్షణ కేంద్రం, పాలిటెక్నిక్ కాలేజీ, హాస్టల్ భవనాలను నిర్మించనున్నట్లు ఎంపీ తెలిపారు. తెలంగాణలో విద్యావ్యాప్తికి అన్ని జిల్లాల్లో కూడా రెడ్డి హాస్టల్ భవనాలు నిర్మించిన ఖ్యాతి వెంకటరామారెడ్డికి దక్కిందన్నారు. ఆయనిచ్చిన స్ఫూర్తితోనే ఎంపీగా తన కోటా నిధుల నుంచి పద్మశాలి, నాయీబ్రాహ్మణ, యాదవ, దళిత సంఘాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల్లో రెడ్డి హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని ఎంపీ గుత్తా కోరారు. సమావేశంలో టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అబ్బగోని రమేష్, వలపురెడ్డి కోటిరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ గుత్తా

చేనేత కళ అద్భుతం



చిటికిని పరిశీలిస్తున్న అధికారులు

భూదాన్‌పోచంపల్లి : సంప్రదాయ చేనేత కళ ఎంతో అద్భుతంగా ఉందని అంతరాష్ట్ర అధికారుల బృందం కొనియాడింది. శనివారం హైదరాబాద్‌లోని స్టాఫ్ కాలేజ్ ఆఫ్ కాలేజ్ ఇండియా ఆధ్వర్యంలో జార్ఖండ్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాల్లో పనిచేస్తున్న 9 మంది మేనేజర్ల బృందం పోచంపల్లిని సందర్శించింది. భద్రావతి కాలనీలో తయారవుతున్న చేనేత వస్త్రాలు, మార్కెటింగ్, కార్మికులకు లభిస్తున్న గిట్టుబాటు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులను పరిశీలించారు. అనంతరం టూరిజం పార్క్, చేనేత సహకార సంఘాన్ని సందర్శించారు. చేనేత వస్త్రాలు, డిజైన్లను పరిశీలించి చేనేత కార్మికుల కళానైపుణ్యాలను కొనియాడారు. అనంతరం వస్త్రాలను కొనుగోలు చేశారు. ప్రోగ్రామ్ డైరెక్టర్ ప్రగతి మాట్లాడుతూ జనరల్ మేనేజ్‌మెంట్ కోర్సులో రెండు వారాల శిక్షణ పొందుతున్న అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన నిమిత్తం ఇక్కడికి వచ్చారని చెప్పారు.

జెడ్పీ చైర్మన్ కుమార్తె వివాహానికి ప్రముఖుల హాజరు



వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

నల్లగొండ : జిల్లా పరిషత్ చైర్మన్ నేనావత్ బాలూనాయక్ కుమార్తె క్యారోలిన్ (సుష్మిత), మాలోత్ రాజుల వివాహం శనివారం హైదరాబాద్‌లోని వీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహానికి పలువురు రాజకీయ ప్రముఖులు, నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట జిల్లాలకు చెందిన అధికారులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పీసీసీ అధ్యక్షుడు ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి, హోంమంత్రి నాయని నర్సింహారెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, గాదరి కిషోర్ కుమార్, పైళ్ల శేఖర్ రెడ్డి, సీఎల్‌పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, తేరా చిన్నపరెడ్డి, పాల్వాయి స్రవంతి, మాజీ ఎమ్మెల్యేలు నోముల నర్సింహయ్య, జూలకంటి రంగారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయాణరెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

మర్రిగూడ: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులను శనివారం కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. వీరు మొదటగా ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌సీ జైన్ మాట్లాడుతూ తనిఖీ చేసిన విషయాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుడు అశోక్, ఎంపీడీఓ ఆర్.రామకృష్ణశర్మ, ఏపీఓ బి.రామచంద్రయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



భట్లపల్లి: ఉపాధి పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

శ్రీకుమార్, అరుణ్‌కు సన్మానం

భువనగిరి : ఇటీవల కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు శ్రీకుమార్, అరుణ్‌లకు శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.జడల అమరేందర్‌గౌడ్ సన్మానించారు. విద్యార్థులు మరెన్నో శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డుకౌన్సిలర్ ఏ.వీ కిరణ్‌కుమార్, టీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్కల చిరంజీవి, కరుణ్‌లు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న జడల అమరేందర్‌గౌడ్

పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులకు చిరునామా.. మిర్యాలగూడ పట్టణం. రైస్ ఇండస్ట్రీ నిర్వహణలో ఆసియా ఖండంలోనే ఈ ప్రాంతం రెండో స్థానంలో నిలిచి రైస్‌బౌల్‌గా పేరొందింది. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా నీరు పుష్కలంగా రావడంతో వరిసాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. దీంతో పాటు రైస్ ఇండస్ట్రీ కూడా దినదినాభివృద్ధి చెందింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 420 పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు ఉండగా, కేవలం ఒక్క మిర్యాలగూడ పట్టణంలోనే 91 మిల్లులు ఉండడం విశేషం. అంతేకాదు 10 వేల కార్మిక కుటుంబాల్లో ఈ పరిశ్రమ వెలుగులు నింపుతోంది. సాధారణ టెక్నాలజీతో ప్రస్థానం ప్రారంభించి ప్రస్తుతం సార్టెక్ టెక్నాలజీతో దూసుకెళ్తోన్న రైస్ ఇండస్ట్రీపై ఈవారం వీకెండ్ స్పెషల్.



రైస్ బౌల్

పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులకు కేరాఫ్.. మిర్యాలగూడ

- 1977లో ప్రారంభమైన పరిశ్రమల ప్రస్థానం
- ఆధునిక టెక్నాలజీతో దినదినాభివృద్ధి చెందుతున్న వ్యాపారం
- ఉమ్మడి జిల్లాలో వేల కుటుంబాలకు ఉపాధి
- ఆసియా ఖండంలోనే రైస్ ఇండస్ట్రీకి ప్రత్యేక గుర్తింపు

మిర్యాలగూడ :

మిర్యాలగూడ పట్టణంలో 1968లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఏర్పడింది. 1974లో అసోసియేషన్ భవనం కూడా నిర్మితమైంది. నాటి నుంచి నేటి వరకు కూడా ఈ పరిశ్రమ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. మిర్యాగూడ పట్టణంలో 1977లోనే పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు ప్రారంభమయ్యాయి. ఆ ఏడాది కేవలం ఆరు బాయిల్డ్ రైస్ మిల్లులతో ప్రారంభమైన రైస్ ఇండస్ట్రీ వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతోంది. నాటి నుంచి సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో మిర్యాలగూడ పట్టణంలోనే 91 రైస్ మిల్లులు, హుజూర్‌నగర్‌లో 14, కోదాడలో 25, హాలియాలో 9 మిల్లులు స్థాపించబడ్డాయి. మిర్యాలగూడకు రైల్వేలైన్ లేనప్పుడు విజయవాడ, కాచిగూడ, భువనగిరి నుంచి బియ్యం ఎగుమతి చేసేవారు. కానీ 1982వ సంవత్సరంలో రైల్వే లైన్ మిర్యాలగూడకు రావడం వల్ల ఎగుమతి ఖర్చులు తక్కువ కావడంతో రైస్ మిల్లులు ఎక్కువగా స్థాపించారు. బాయిల్డ్ రైస్‌కు కావాల్సిన ధాన్యం ఎక్కువగా నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో పండడంతో రైస్ ఇండస్ట్రీ రోజురోజుకు కొత్త రూపుదాల్చుతోంది.



మిర్యాలగూడ : ఓ మిల్లులోని బియ్యం, ధాన్యం బస్తాలు

ఇక్కడి రైస్‌మిల్లులకు ప్రత్యేక గుర్తింపు

మిర్యాలగూడ ప్రాంతంలోని రైస్ మిల్లులకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మొట్టమొదట పారాబాయిల్డ్ రైస్ మిల్లులతో ప్రారంభమైన ప్రస్థానం ఇప్పుడు సార్టెక్ రైస్ మిల్లులతో నిర్వహిస్తున్నాం. ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తేనే బియ్యం మార్కెట్‌లో విక్రయించుకునే పరిస్థితి ఉంది. దీంతో ఆధునిక టెక్నాలజీ వైపు దృష్టి మరల్చాం. ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ఆయకట్టులోని రైతులకు కూడా ధాన్యం విక్రయంలో ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం.

- కె. రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మిర్యాలగూడ



బియ్యం ఎగుమతులు ఇక్కడినుంచే..

హైదరాబాద్, వరంగల్‌తో పాటు ఇతర రాష్ట్రాలు, దేశాలకు కూడా మిర్యాలగూడ నుంచే ఎక్కువగా బియ్యం ఎగుమతి అవుతున్నాయి. మన బియ్యానికి ఇతర రాష్ట్రాలు, దేశాల్లో మంచి గిరాకీ ఉంది. పార్‌బాయిల్డ్ రైస్ మిల్లుల నుంచి తయారైన బియ్యాన్ని ఎక్కువగా ముంబయి మార్కెట్‌కు తరలిస్తారు. అలాగే ధాన్యాన్ని సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా దిగుమతి చేసుకుంటాము.

- శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి, మిర్యాలగూడ




ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం..

రైస్ మిల్లుల వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారుగా 8 నుంచి పది వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. ప్రస్తుతం హమాలీ కార్మికులు మన ప్రాంతంలో లేకపోవడం వల్ల బిహార్ నుంచి కొందరు వచ్చి ఇక్కడ ఉపాధి పొందుతున్నారు. సుమారుగా మూడు వేల మంది హమాలీ కార్మికులు బిహార్‌కు చెందిన వారు ఉన్నారు. ఇక్కడి రైస్ మిల్లుల వల్ల ఇతర రాష్ట్రాల వారికి కూడా ఉపాధి కల్పించడం గర్వంగా ఉంది.

- గండె రాము, రైస్ మిల్లర్, మిర్యాలగూడ





మిర్యాలగూడలోని పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లులు







మిర్యాలగూడ : ధాన్యం దిగుమతి చేసేందుకు క్యూలో ఉన్న లారీలు

ఉపాధికి

• రైస్ ఇండస్ట్రీతో ఉమ్మడి జిల్లాలో పది వేల కుటుంబాలకు ఉపాధి • ఇందులో మూడ

మిర్యాలగూడ :

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రైస్ ఇండస్ట్రీ వల్ల ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. ప్రతి రైస్ మిల్లులో 50 నుంచి 80 మంది వరకు వివిధ రకాలుగా ఉపాధి పొందుతున్నారు. హమాలీ కార్మికులతో పాటు లారీ డ్రైవర్లు, మిల్లు డ్రైవర్లు, గుమస్తాలు, పాత బస్తాలు కుట్టేవారు ఇలా ఒక్కొక్కరు ఒక్కో ఉపాధి పొందుతున్నారు. ఉమ్మడి జిలాలోని 420 రైస్ మిల్లుల్లో సుమారుగా పది వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. గతంలో మన ప్రాంతానికి చెందిన వారు హమాలీ కార్మికులుగా పని చేసే వారు కానీ ప్రస్తుత పరిస్థితుల కారణంగా హమాలీ కార్మికులుగా మన ప్రాంతానికి చెందిన వారు పని చేయడం లేదు. కేవలం గుమస్తాలుగా ఇతర పనుల్లో మాత్రమే ఉంటున్నారు. రైస్ మిల్లుల్లో కార్మికులుగా పని చేస్తున్న వారు రోజుకు రూ.500 నుంచి రూ.800 వరకు సంపాదిస్తున్నారు.

70 శాతం కార్మికుల సంక్షేమానికి..

రైస్ మిల్లుల్లో పని చేస్తున్న కార్మికులకు మిల్లుల యాజమాన్యం పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. పూర్తి స్థాయిలో రైస్ మిల్లర్లు కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకున్నా 70 శాతం

రైస్‌మిల్లులే జీవనాధారం



పట్టణం శివారులో ఉన్న రైస్ మిల్లులు మాకు జీవనాధారంగా మారాయి. ఇవి కూలీలకు ఉపాధి కల్పిస్తున్నాయి. మిల్లులతో హమాలీల జీవితం ముడిపడి ఉంది. వీటి వల్లే నిరంతర ఉపాధి లభిస్తుంది. ఈ పరిశ్రమలు మా జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి.

- మచ్చ ఎల్లయ్య, తాళ్లగడ్డ, హమాలీ

పదేళ్ల క్రితం వచ్చా..

పదేళ్ల క్రితం నేను మిర్యాలగూడకు వచ్చాను. రైస్ మిల్లుల్లో హమాలీ కార్మికుడిగా ప మాకు ఇక్కడ సరిపోను పని దొరుకుతుంది. 15 రోజులకు ఒకసారి మాకు రావాల్సిన డ నుంచి తీసుకుని పంచుకుంటాం. మేము ఆరు మాసాలకు ఒకసారి బిహార్‌కు వెళ్లి మా భ్యులతో గడుపుతాం.

- పులీస్‌సింగ్, హమ

మన బియ్యం విదేశాల్లో ఫేమస్

శ్రీలంక, దుబాయ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా దేశాలకు ఇక్కడి నుంచి బియ్యం ఎగుమతి



ఎగుమతికి సిద్ధంగా ఉన్న బియ్యం

మిర్యాలగూడ : మిర్యాలగూడ పరిసర ప్రాంతాల నుంచి సేకరించిన బియ్యం ఇతర దేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి. ప్రధానంగా హైదరాబాద్, వరంగల్‌కు ఎక్కువ బియ్యం ఎగుమతి అవుతాయి. అంతేకాకుండా శ్రీలంక, దుబాయ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా దేశాలకు కూడా ఇక్కడి నుంచి బియ్యం ఎగుమతి అవుతుంటాయి. ఆయా దేశాల్లో అక్కడ పండించే బియ్యం కంటే మనం బియ్యాన్నే ఎక్కువ ఇష్టపడుతుంటారు. బాయిల్డ్ బియ్యం ఎక్కువగా తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, కేరళ, గుజరాత్ రాష్ట్రాలతో పాటు చెన్నై పోర్టు నుంచి శ్రీలంకకు ఎగుమతి చేస్తారు. పచ్చి బియ్యం దుబాయ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా దేశాలకు కూడా నేరుగా మిర్యాలగూడ నుంచి బియ్యం ఎగుమతి చేస్తున్నారు.

ఇతర జిల్లాల నుంచి ధాన్యం దిగుమతి

సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు ప్రాంతంలోని ధాన్యం పూర్తిగా కొనుగోలు చేసినా ఇంకా ఇతర ప్రాంతాల నుంచి రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకుంటారు. ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్ పూర్తి కాగానే ధాన్యం నిల్వలు పెట్టుకొని ఏడాదంతా వ్యాపారం సాగిస్తుంటారు. ఖరీఫ్‌లో ఖమ్మం, నిజామాబాద్ జిల్లా వర్ని, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ జిల్లా నుంచి ఖరీఫ్ ధాన్యం దిగుమతి చేసుకుంటుండగా, రబీలో నంద్యాల నుంచి కూడా ధాన్యం దిగుమతి చేసుకుంటారు.

కస్టమ్ మిల్లింగ్‌తో మిల్లర్లకు ఊరట

కస్టమ్ మిల్లింగ్ వల్ల రైస్ మిల్లర్లకు కొంత మేర ఊరట కలుగుతోంది. ప్రతి ఏటా ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం కస్టమ్ మిల్లింగ్ పేరుతో బియ్యం పట్టించడానికి మిల్లర్లకు ఇస్తుంది. ధాన్యంలో 68 శాతం బియ్యాన్ని ప్రభుత్వానికి ఇస్తారు. ధాన్యం కొనుగోలు చేసి నిర్వహించుకోలేని కొంత మంది మిల్లర్లకు కష్టకాలంలో ప్రభుత్వం ధాన్యం ఇవ్వడం వల్ల కొంత మేరకు ఊరట కలుగుతుంది. ప్రభుత్వం ఇచ్చే ధాన్యానికి కస్టమ్ చార్జీలు చెల్లిస్తుంది. ప్రభుత్వం 2016–17 రబీ సీజన్‌లో ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల ద్వారా 3.26 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. కాగా కస్టమ్ మిల్లింగ్ కోసం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 86 రైస్ మిల్లులకు ఇవ్వగా, ఎక్కువగా సుమారు 60 రైస్ మిల్లులకు మిర్యాలగూడ ప్రాంతం వారికే ఇచ్చారు. అందుకు గాను మిలర్ల నుంచి 2.21 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉంది. అయితే ఈనెలాఖరు వరకు గడువు విధించారు. కానీ ఇప్పటికే కొన్ని రైస్ మిల్లుల వారు నూరు శాతం బియ్యం ఇచ్చారు. సీఎంఆర్ వల్ల మిల్లర్లకు కొంత మేలే జరుగుతుంది.



ధాన్యం కాంటా వేస్తున్న హమాలీలు







...నెలవు..

...ు వేల మంది బిహార్ హమాలీలే.. • కార్మికులకు అందుతున్న పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం

...రైస్ మిల్లర్లు కార్మికులు సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నారు.

...్రతి మిల్లులో బిహార్ కార్మికులు

...మ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు వేల మంది ...్ రాష్ట్రానికి చెందిన కార్మికులు వివిధ రైస్ ...ల్లుల్లో పని చేస్తున్నారు. వీరు స్థానికంగానే ...ాసం ఉంటూ హమాలీ కార్మికులుగా పని ...్నారు. గతంలో మన ప్రాంతంలో తక్కువ మంది బిహార్‌కు చెందిన వారు ఉండగా ...స్తుతం ప్రతి రైస్ మిల్లులో సుమారుగా 30 ...ఆరాష్ట్రానికి చెందిన కార్మికులే ఉండడం ...గమనార్హం. వీరు దినసరి కూలీలుగా పని చేయడం వల్ల రోజుకు రూ.500 పైగా సంపాదిస్తున్నారు.



...గు నెలలకోసారి ...కి వెళ్తా..



...బిహార్ రాష్ట్రంలోని కర్‌సౌలీ ... అక్కడి నుంచి 30 మంది ...లు నాతో పాటు ఇక్కడికి ... త్రిపురారంలోని రైస్ మిల్లులో ...స్తూ ఉపాధి పొందుతున్నాం. ఈ రైస్ మిల్లులో తొమ్మిదేళ్లుగా ...స్త్రీగా పనిచేస్తున్నా. సీజన్‌లో రోజుకు రూ .1,000 నుంచి ...500 సంపాదిస్తున్నా. నాలుగు నెలలకోసారి ఇంటికి వెళ్తా.

- దినేష్‌యాదవ్, రైస్ మిల్లు మేస్త్రీ, బిహార్



...ని చేస్తున్నా. ...బ్బులు మేస్త్రీ ... కుటుంబస

...ాలీ, బిహార్

ధాన్యం బస్తాలు మోస్తున్న హమాలీలు



సార్టెక్ టెక్నాలజీతో..

ఉమ్మడి జిల్లాలో 80 శాతం మిల్లులు ఈ టెక్నాలజే వినియోగం
బియ్యంలో రాళ్లు, మట్టిపెల్లలు లేకుండా చూడడం దీని ప్రత్యేకత

బియ్యం ధరలు

బియ్యం రకం	ధరలు (క్వింటాకు)
బాయిల్డ్ బియ్యం	రూ.2,350
స్టీమ్ బియ్యం	రూ.3,800
పచ్చి బియ్యం	రూ.4,200



మిర్యాలగూడ : ఇక్కడి రైస్ మిల్లులు సాధారణ టెక్నాలజీతో ప్రారంభమై ప్రస్తుతం సార్టెక్ టెక్నాలజీతో నడుస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నూటికి 80 శాతం మిల్లులు ఈ టెక్నాలజీలోనే కొనసాగుతున్నాయి. ఇటాచీ కంపెనీకి చెందిన సార్టెక్ టెక్నాలజీని ఉపయోగించి మిల్లులు బియ్యం నాణ్యతను పెంచుతున్నాయి. బియ్యం పట్టే సమయంలో బియ్యంలో వచ్చే నల్ల గింజలు, ఎర్ర గింజలు, మట్టి పెల్లలు, రాళ్ల లేకుండా చేసేందుకు ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. అంతే కాకుండా బియ్యం కూడా సన్నగా, మెరిసే విధంగా చేస్తోంది. అలా ఉంటేనే ఎగుమతి శాతం అవకాశం ఉన్నందున ఎక్కువ మంది మిల్లర్లు ఈ సార్టెక్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు.

మిర్యాలగూడలోనే మొదటగా మిల్లులు

నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడలోనే మొట్టమొదట పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు ప్రారంభమయ్యాయి. 1977లో నిర్మించిన మిల్లులు ఇంకా కొనసాగుతున్నాయి. గతంలో ఉన్న యాజమాన్యం మారినప్పటికీ కొత్తవారితో ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. మిర్యాలగూడలో మొట్టమొదట స్థాపి చిన పార్‌బాయిల్డ్ రైస్ మిల్లుల్లో శ్రీ వెంకటరమణ పార్‌బాయిల్ట్ రైస్ మిల్లు, సీతారామాంజనేయ, వీరాంజనేయ, జనతా రైస్ ఇండస్ట్రీలు ఇంకా నిర్విరామంగా కొనసాగుతుండడం విశేషం.

ఏ కాలంలోనైనా పని దొరుకుతుంది



మిర్యాలగూడ పట్టణం పరిధిలో నెలకొల్పిన రైస్‌మిల్లుల వల్ల ఏకాలంలోనైనా మాకు పని దొరుకుతుంది. పనులు వెతుక్కోవాల్సిన అవసరం లేదు. కష్టపడే హమాలీకి తిండి తిప్పలకు బాధ లేదు. కూలీ వేతనాలు కూడా తగు సమయంలో ఇవ్వడం వల్ల పిల్లలను మంచి చదువులు చదివించుకుంటున్నాం. పంట దిగుబడులు ఇచ్చినప్పుడు ఎక్కువ పని గంటలు పని లభిస్తుంది. ధాన్యం నిలువ అనంతరం వేసవి కాలంలో వాటిని బియ్యంగా మలిచే సమయంలో ఉపాధి లభిస్తుంది. మండలంలో ఉన్న రైస్ మిల్లులతో హమాలీ కార్మికులకు ఉపాధి లభిస్తుంది. గతంలో ప్రతి మూడేళ్లకోసారి మిల్లు లావాదేవీలపై 20శాతం బోనస్‌గా ఇచ్చేవారు. ప్రస్తుతం 15శాతం మాత్రమే ఇస్తున్నారు. ధరలకు అనుగుణంగా కూలిరేట్లు పెంచితే మరింత బాగుంటుంది. ప్రస్తుతం ఎగుమతి, దిగుమతికి మూడు రూపాయలే ఇస్తున్నారు.

-గువ్వల వెంకన్న, హమాలీ, యాద్గార్‌పల్లి


Weekend





ఆయకట్టు అన్నదాతకు భరోసా..

- రైస్ మిల్లులతో రైతులకు ప్రయోజనం
- రవాణా చార్జీలు లేకుండా మిల్లుల్లో ధాన్యం విక్రయం
- మిగతా వారి కంటే ఎక్కువ ధర చెల్లింపు



సాగర్ ఎడమ కాల్వ

మిర్యాలగూడ :

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు రైతులకు మిర్యాలగూడ పరిధిలోని పార్‌బాయిల్డ్ రైస్ మి ల్లులు భరోసా కల్పిస్తున్నాయి. ఈ ఆయ కట్టు పరిధి లో నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లోని 17 మండలాల్లో 3.60 లక్షల ఎకరాల్లో వరి, వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎక్కువగా సన్నరకం ధాన్యం పంటలు సాగు చేసి ఆయకట్టు పరిధిలో ఉన్న నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, హాలియా, సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్, కోదాడ సమీపంలోని రైస్ మిల్లులకు విక్రయించుకుంటున్నారు. అదేవిధంగా రబీ సీజన్‌లో పండించిన 1001, 1010 రకం ధాన్యం విక్రయించుకోవడానికి కూడా పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు అనుకూలంగా ఉండడం వల్ల రైతు లకు ఇబ్బందులు తప్పాయి. రైతులకు మిల్లులు అందుబాటులో ఉండడం వల్ల రవాణా చార్జీలు కూడా మిగులుతున్నాయి. అంతే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన రైతుల కంటే ఆయకట్టు రైతు లకు మిల్లర్లు క్వింటాకు అదనంగా రూ.100 నుంచి రూ.150 ఎక్కువ ధర చెల్లిస్తున్నారు.

ఆయకట్టులో వరిపొలాలు



సమీప మిల్లుల్లో ధాన్యం విక్రయిస్తా..



పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి స్థానికంగా మార్కెట్ సౌకర్యం అందుబాటులో లేదు. మార్కెట్‌కు వెళ్లాలంటే మిర్యాలగూడకు వెళ్లాలి. అంతదూరం వెళ్లలేక ఏటా గ్రామ సమీపంలోని రైస్ మిల్లులోనే ధాన్యం విక్రయిస్తున్నా. రవాణా భారం కూడా తగ్గుతుంది. దీంతో కొంత మేలు జరుగుతోంది.

- అనుముల సుధాకర్‌రెడ్డి, రైతు, త్రిపురారం

ఆయకట్టు రైతులకు మేలు



మిర్యాలగూడ పరిధిలో వెలసిన రైస్ మిల్లుల వల్ల రైతులకు మేలు జరుగుతుంది. రైస్ మిల్లుల యజమానులకు , రైతులకు ఉన్న అనుబంధం వల్ల కొన్ని మిల్లుల యాజమాన్యాలు రైతుకు ముందస్తు పెట్టుబడులకు డబ్బులు కూడా సమకూర్చుతున్నారు. భారీగా దిగుబడి వచ్చిన సమయంలో మిల్లుల్లో ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులకు ఇబ్బందులు తొలిగి పోతున్నాయి.

- పి.గోవిందరెడ్డి, రైతు, కిష్టాపురం(మిర్యాలగూడ)

సులభంగా మార్కెట్ చేసుకుంటున్నాం

రైస్ మిల్లులను విరివిరిగా నెలకొల్పడంతో పండించిన ధాన్యం సులభంగా మార్కెట్ చేసుకొనేందుకు తోడ్పడుతున్నాయి. మిల్లుల మధ్య పోటీ ఏర్పడడం వల్ల ధాన్యానికి గిట్టుబాటు ధర లభిస్తుంది. ధాన్యం అమ్మిన వెంటనే బిల్లు చెల్లిస్తున్నారు. దీంతో మాకు ప్రయోజనం చేకూరుతుంది. మిల్లులు లేకపోతే ధాన్యం మార్కెట్ చేసుకోవడంలో ఇక్కట్లు ఎదురయ్యేవి. వ్యయప్రయాసలు ఉండేవి.

- దండ కమలాకర్‌రెడ్డి, రైతు, కొత్తగూడెం (మిర్యాలగూడ)



మార్కెట్ కంటే రైస్ మిల్లులే నయం

పండిన ధాన్యాన్ని మార్కెట్ యార్డు, పీఏసీఎస్, ఐకేపీ కేంద్రాలకు తరలిస్తే రోజుల తరబడి నిరీక్షించాలి. మిల్లుల్లో అయితే నేరుగా తరలించి వెంటనే డబ్బులు తీసుకోవచ్చు. అవసరమున్నప్పుడూ యాజమాన్యాల నుంచి ఇబ్బందులు లేకుండా పెట్టుబడులకు డబ్బులు తీసుకునేందుకు వీలుంది. మార్కెట్ యార్డులో అయితే నెలల తరబడి బిల్లులు రాక ఇబ్బంది పడాల్సి వస్తుంది.

- జెర్రిపోతుల శ్రీను, రైతు, మొల్కపట్నం(వేములపల్లి)



ముందుగానే పెట్టుబడి డబ్బులు తీసుకుంటాం..



రైస్ మిల్లుల వల్ల ధాన్యం అమ్మకాలు సునాయాసంగా జరుగుతున్నాయి. అవసరమున్నప్పుడూ ముందస్తుగానే మిల్లు యాజమాన్యాల నుంచి వ్యవసాయ పెట్టుబడులకు డబ్బులు తీసుకుంటున్నాం. పంట చేతికి వచ్చిన వెంటనే పెట్టుబడి పెట్టిన మిల్లు యజమానికి ధాన్యం విక్రయిస్తున్నాం. దీంతో పెట్టుబడి పోను మిగతా డబ్బులు వెంటనే చెల్లిస్తున్నారు. ప్రయోజకంగా ఉన్నాయి.

- పగిళ్ల రామ్మూర్తి, రైతు, వేములపల్లి

రవాణా ఖర్చులు కూడా లేవు



పండించిన ధాన్యం మిర్యాలగూడకు వెళ్లి విక్రయించుకోవాలి. రవాణా ఖర్చులు అధికమవుతున్నాయి. మా గ్రామ సమీపంలోని రైస్ మిల్లులు ఉండటం వల్ల మాకు చాలా సౌకర్యవంతంగా ఉంది. ధాన్యం ఇక్కడే విక్రయిస్తున్నాం. డబ్బులు కూడా 15 రోజుల్లో ఇస్తారు.

- బచ్చలకూరి భద్రమ్మ, రైతు, త్రిపురారం

చదువులో పట్టు సాధించాలి

- తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ప్రతినిధులు
- వంగపల్లి వివేకానంద ఫార్మసీ కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్ ఫర్ సక్సెస్‌పై అవగాహన సదస్సు

యాదగిరిగుట్ట (ఆలేరు) : ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్యార్థులు చదువుపై పట్టు సాధించి ఉద్యోగాలను సంపాదించాలని తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం అమెరికా అధ్యక్షుడు ఎనుగు లక్ష్మణ్, ఇండియా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి గున్‌రెడ్డి, ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ టీడీఎఫ్ అధ్యక్షుడు ఉపేందర్, వెంకట్‌రెడ్డి, వివేకనందా ఫార్మసీ కళాశాల డైరెక్టర్ ఉదయ్‌కుమారెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి వివేకనందా ఫార్మసీ కళాశాలలో శనివారం విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ ఫర్ సక్సెస్ అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల స్థాయిలో విద్యార్థులు అనుకున్న నిర్దేశాన్ని నిర్ణయించుకుంటే ఉద్యోగాల్లోకి సులువుగా వెళ్లవచ్చన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పోటీ పరీక్షల్లో రాణించే విధంగా నిరంతరం శ్రమించాలన్నారు. ఉద్యోగాల్లో స్థిరపడేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. ఉద్యోగాలకు వెళ్లే ముందు ఇంటర్వ్యూలు ఖచ్చితంగా ఉంటాయని, అలాంటి సమయంలో క్రమశిక్షణ బాగుంటేనే మార్కులు పడతాయని వెల్లడించారు. ఫార్మసీ రంగాల్లో విద్యార్థులు నాణ్యమైన చదువులను చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమెరికా ఆట ప్రతినిధి, కళాశాల డైరెక్టర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ గిరి, ఏఓ వేణుగోపాల్‌రెడ్డి, వివేకనందా ఫార్మసీ కళాశాలతో పాటు వరంగల్‌లోని నేతాజీ ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ ఉదయ్‌కుమార్

రాష్ట్రంలో కొరవడిన సామాజిక న్యాయం

భువనగిరిటౌన్ : కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో సామాజిక న్యాయం కొరవడిందని టీమాస్ ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు మేడి పాపయ్య, పైళ్ల ఆశయ్యలు పిలుపునిచ్చారు. శనివారం భువనగిరిలో బాబు జగ్గీవన్‌రాం భవన్‌లో టీమాస్ ఫోరం ఆవిర్భావ సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయం కలగా మారిందన్నారు. రాష్ట్రంలో 93 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఎంబీసీ, అగ్రవర్ణ పేదలు, మహిళలకు ఏ దశలోనూ న్యాయం జరగడంలేదని తెలిపారు. హక్కులను అమలు చేయాలని అడిగితే అణగదొక్కే చర్యలను ముమ్మరం చేశారన్నారు. ఈనెల 29న జిల్లాలో నిర్వహించే టీమాస్(తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్య వేదిక) జిల్లా ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు కూరపాటి రమేశ్, బెల్లి కృష్ణ, ధరవత్ గణేశ్, సుర్పంగి శివలింగం, మాటూరి బాలరాజు, బట్టు రాంచంద్రయ్య, కొత్త నర్సింహాస్వామి, కల్లూరి మల్లేశం, సిర్పంగి స్వామి, రత్నపురం పద్మ, బట్టుపల్లి అనురాధ, రేష్మా, ఎక్బాల్ చౌదరి, కూరెళ్ల నర్సింహా, దూప్‌సింగ్, భువనగిరి శ్రీనివాస్‌నేత, టి.వెంకటేష్, రావుల రాజు, చంద్రమ్మ, భాస్కర్, రాములు పాల్గొన్నారు.

‘ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలి’

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఒక్కరూ ఖడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. శనివారం భువనగిరిలో అంబేద్కర్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జిలు పెట్టుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ ఎన్నికల ముందు ఇతర దేశంలో ఉన్న నల్ల డబ్బును బయటకు తీసుకొచ్చి పేద కుటుంబానికి రూ.లక్ష చొప్పున పంచుతామని చెప్పి ప్రస్తుతం అలాటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కరం చేస్తామని, సంవత్సరంలో దేశంలో కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేటికి మూడు సంవత్సరాలు అయినా అలాటి ప్రక్రియ చేయడం లేదని ఆరోపించారు. దేశంలో తీసుకుటున్న జీఎస్టీ, పెద్ద నోట్లు రద్దు విధానాల వల్ల పేదలపై అధిక భారం వేస్తున్నారని గోరక్షణ పేరుతో దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు జెట్టా రములు, ఎల్లయ్య, అంజయ్య, అంజనేయులు, కె.రవి, శ్రీను, వనం రాజు, గణేష్, ఎల్లయ్య, రాజు, కృష్ణాలు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరిఅర్బన్ : స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ సురేష్‌చంద్రారెడ్డి అన్నారు. శనివారం భువనగిరి ఎంపీడీఓ కార్యాలయంలోని మండల సమాఖ్య భవనంలో నిర్వహించిన మహిళ సంఘాల సభ్యుల మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆలేరులో ఈనెల 30న మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రతి ఇంటిలో మొక్కలను పెంచాలని, మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. మహిళ సంఘాల సభ్యురాలు పొదుపు సంఘం సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భువనగిరి మండలానికి స్త్రీనిధి రుణాల కింద 600 యూనిట్లు ఉన్నాయని, మండలంలోని మహిళ సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎఫ్‌ఓ శ్రీనివాస్, స్త్రీనిధి మేనేజర్ సుధాకర్, ఎపీఎం లింగయ్య, సుధాకర్, అశో క్, అధ్యక్షురాలు కె.సుజాత, నిర్మాల, సభ్యులు పాల్గొన్నారు.

బిందుసేద్యంతో రైతులకు మేలు

సంస్థాన్ నారాయణపురం (మునుగోడు) : బిందు సేద్యం ద్వారా నీటి వృథాను అరికట్టడంతో పాటు రైతుకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి అనూష అన్నారు. ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ సహకారంతో సిగ్నెట్ కంపెనీ వారి ఆధ్వర్యంలో బిందుసేద్యంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రిప్ ద్వారా ఫెర్టిగేషన్ విధానాన్ని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి అనూష మాట్లాడుతూ డ్రిప్ ద్వారా తక్కువ నీటితో అధిక పంటలను సాగు చేయవచ్చని, కలుపు మొక్కలు కూడా తక్కువగా వస్తాయన్నారు. కాంప్లెక్స్ ఎరువులు కూడా అరక ద్వారా కాకుండా, డ్రిప్ ద్వారా వేయడంతో కూలీల ఖర్చులు, విద్యుత్‌ను కూడా ఆదా చేయవచ్చన్నారు. పట్టుపురుగుల పెంపకం వల్ల ఎలిగే లాభాలను వివరించారు. దేవరపల్లి రవీందర్‌రెడ్డి వ్యవసాయ పొలంలో రైతులకు ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి అంజయ్య, మండల అధికారి శ్రీనివాస్, కంపెనీ ప్రతినిధులు ఎం.శేఖర్, హేమంత్, రైతులు రవీందర్ రెడ్డి, యాదయ్య, అంజయ్య, నర్సింహ, సత్తిరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్

తుర్కపల్లి (ఆలేరు) : గిరిజన సంస్కృతికి ప్రతిక తీజ్ పండగ అని డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలోని సుక్యతండాలో జరిగిన తీజ్ వేడుకల్లో ఆ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాల్లో తీజ్ పండుగను కలిసిమెలసి జరుపుకోవడం హర్షణీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనే అన్ని తండాల్లో అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనితరాజారాం, ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది సత్యానారాయణ, ఎంపీటీసీ యేశబోయిన రాజయ్య, బద్దునాయక్, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎరుకల వెంకటేశ్‌గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కిషన్ నాయక్, శ్రీనివాస్, భాస్కర్‌నాయక్, రాములు నాయక్, లింగనాయక్, బిచ్చునాయక్, మహిళలు పాల్గొన్నారు.


తీజ్ వేడుకల్లో పాల్గొన్న భిక్షమయ్యగౌడ్ తదితరులు

‘రిజర్వేషన్లపై గెజిట్ విడుదల చేయాలి’

భువనగిరిటౌన్ : మైనార్టీ రిజర్వేషన్లపై గెజిట్ విడుదల చేయాలని కోరుతూ సెప్టెంబర్ 4న యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాకు మైనార్టీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మైనార్టీ సబ్‌ప్లాన్ రిజర్వేషన్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఎండి అబ్బాస్ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరిలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు అసెంబ్లీలో ఆమోదించడం వల్ల ప్రయోజనం లేదని, వెంటనే గెజిట్ నోటిఫికేషన్ జీఓ విడుదల చేసి రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉద్యోగాలు భర్తీ జరుగుతున్నా.. మైనార్టీలకు రిజర్వేషన్లు అమలు కాకపోవడంతో నిరుద్యోగ మైనార్టీ యువత నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు యంఏ ఎక్బాల్, ఎండి.జహంగీర్, మీర్‌ఖాజాఅలీ, లతీఫ్, ముగ్బుల్, సలీం, మీర్ యూసుఫ్, హుస్సేన్, అబ్బాస్, సయ్యద్ పాల్గొన్నారు.

ఘనంగా బాబా విగ్రహ ప్రతిష్ఠాపన


విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

బీబీనగర్ (భువనగిరి) : మండలంలోని భట్టుగూడెంలో నిర్మించిన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో శనివారం బాబా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట దాత ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దంపతులు యంత్ర, ప్రాణ ప్రతిష్ట పూజలను నిర్వహించి విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్‌రెడ్డి, జెడ్పీటీసీ బస్వయ్య, వైస్‌ఎంపీపీ లింగయ్య, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అశోక్, ఆలయ చైర్మన్ అంజనేయులు, ఎంపీటీసీలు డి.వెంకటేష్, చంద్రశేఖర్, జానా లావణ్యమల్లేశ్, శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల్‌రాజు, నాయకులు గూడూరు జైపాల్‌రెడ్డి, సత్తీష్, శేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

కర్నాటకకు వెళ్లిన రాష్ట్ర బృందం


రాయచూర్ యూనివర్సిటీలో వ్యవసాయ పనిముట్లను పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర బృందం సభ్యులు

మోత్కూరు (తుంగతుర్తి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు ఆధునిక వ్యవసాయ పనిముట్ల పరిశీలనకు వ్యవసాయ అనుబంధ శాఖల తెలంగాణ రాష్ట్ర అధికారుల బృందం కర్నాటక రాష్ట్రంలోని రాయచూర్ వ్యవసాయ, ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయాన్ని, పలు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఆధునిక వ్యవసాయ పనిముట్ల తయారీ, వాటి పనితీరును రాష్ట్ర బృందం పరిశీలించింది. పరిశీలనకు వెళ్లిన రాష్ట్ర బృందంలో టీఆర్‌ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఆగ్రో చైర్మన్ కిషన్‌రావు, ఇరిగేషన్ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, హౌసింగ్ చైర్మన్ భూమారెడ్డి, తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి, ఏడీ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఆగ్రోడ్స్ ఆర్‌ఎం వెంకన్న ఉన్నారు.

రికార్డులు సవరణ చేసుకోవాలి

వలిగొండ : గ్రామాల్లోని రైతులు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరాల్లో భూమికి సంబంధించిన రికార్డులు సవరణలు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని తహసీల్దార్ యాదయ్య అన్నారు. మండలంలోని వెమిలికొలాల్లో పట్టాదారు, పాసుపుస్తకాల రికార్డుల సవరణను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు సోమనబోయిన నర్సింహ, నాయకులు బందెల రమేష్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన

భువనగిరి : పట్టణంలోని విద్యానగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే లలిత సహస్రనామార్చన పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా విభాగం రాష్ట్రప్రముఖ్ పావని, ఉమ్మడి జిల్లా ప్రముఖ్ పి.ఎస్ మీరాబాయి, పట్టణ అధ్యక్షుడు పస్పునూరి మనోహర్, గంగం యాదగిరిరెడ్డి, రంగారెడ్డి, భవాని, విజయలక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

భువనగిరిఅర్బన్ : ఉత్తమ అవార్డును పొందిన తహసీల్దార్ కొప్పుల వెంకట్‌రెడ్డి, నాయబ్ తహసీల్దార్ సిద్ధార్థకుమార్‌లను మాజీ మున్సిపల్ చైర్మన్ కొలుపుల కమలాకర్ శనివారం భువనగిరిలోని తహసీల్దార్ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండడి ఉపేందర్‌రెడ్డి, ఉపేందర్, గోపాల్, ఇస్తారి, చంద్రమోహన్, హరికిషన్‌లు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

భువనగిరిఅర్బన్ : ఈనెల 23, 24వ తేదీల్లో మండలంలోని చీమలకొండూరులో నిర్వహించే సీపీఎం మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. కార్యక్రమంలో నాయకులు అంజయ్య, స్వామి, చక్రపాణి, రాజు, పోషయ్య, కృష్ణమూర్తిల పాల్గొన్నారు.

శనిదేవత విగ్రహ ప్రతిష్ఠాపన

భువనగిరి : పట్టణంలోని పచ్చల కట్టసోమేశ్వరాలయంలో శనిత్రయోదశిని పురస్కరించుకుని దేవాలయ ప్రాంగణంలో నాగరాజు శర్మ ఆధ్వర్యంలో శనిదేవత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం హోమాలు, పూజలను పరమపూజ్య శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి, దత్తత్రయ పీఠాధిపతి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆలయంలోని శివలింగానికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఇరుకుల రామక్రిష్ణ, సభ్యులు మణికుమార్‌గౌడ్, గౌలికార్ కిషన్, ప్రమోద్, శ్రీనివాస్, నరేందర్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

భూదాన్‌పోచంపల్లి : పరిసరాల పరిశుభ్రతను పాటించి ఆదర్శ స్వచ్ఛ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని యువ తెలంగాణ పార్టీ మండల ఇన్‌చార్జ్ బండారు ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం యువ తెలంగాణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ, గ్రంథాలయ పరిసరాలను డోజర్‌తో శుభ్రపరిచారు. టాయ్‌లెట్స్, సమీప పరిసరాల్లో బ్లీచింగ్ చల్లారు. కార్యక్రమంలో నాయకులు ఎలగందుల సత్యం, వంగూరి స్వామి, గడ్డమీది నాగరాజు, కొంగరి రాజు, ముద్దం కరుణాకర్, శివారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, పద్మ, విజయలక్ష్మి, వెంకటరమణ, రాంమూర్తి పాల్గొన్నారు.

చేయూతనివ్వాలి

వలిగొండ : ఫొటోగ్రాఫర్లకు చేయూతనిచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కొంపెల్లి విజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఫొటోగ్రఫీ డే ను ఘనంగా నిర్వహించుకున్నారు. జెండావిష్కరణ చేసి ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లకు బ్యాంక్‌ల ద్వారా సబ్సిడీపై వ్యక్తిగత రుణాలు అందించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో మెమోరండమ్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బల్లెపు కృష్ణస్వామి, అంబరీష, గణేష్, మునీందర్, నర్సింహా చారి, రామదాసు, రంజిత్, రమేష్, కృష్ణ, వేణు పాల్గొన్నారు.

భువనగిరి : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సంతోష్‌నగర్‌లో సీనియర్ ఫొటోగ్రాఫర్లకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు కొలుపుల వివేకానంద మాట్లాడుతూ సజీవానికి ఫొటోలు దర్పనంలాంటివి అన్నారు. సన్మానించిన వారిలో ఫొటోగ్రాఫర్లు కృపానగరం ఫణిందర్, జాకీర్ హుస్సేన్, కొల్లోజు శివకుమార్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గొట్టిపాముల బాబురావ్, దుడుక రామక్రిష్ణ, నాయకులు చంద్రయ్య, గోవర్ధనచారి, సున్నం నర్సింహ, ఎస్‌కె అమీర్‌పాషా, బాబు, జహంగీర్, నరేష్‌లు ఉన్నారు. అనంతరం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్ ఫణీందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బర్రె నరేష్, రాజేంద్రప్రసాద్, సతీష్, రఘు ఉన్నారు.


భువనగిరి : ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న నాయకులు

తుర్కపల్లి : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం ఫొటోగ్రాఫర్లు తెలంగాణ విగ్రహం వద్ద కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఎశాల క్రిష్ణ, ఆకుల రమేశ్, ముట్టుజీపల్లి చంద్రం, నర్సింహ, రమేశ్, సిద్దింకి మహేశ్, రమేశ్, శారద క్రిష్ణ, పబ్బోజు సురేందర్, సత్యనారాయణ, వెంకటేశం, భాస్కర్, సత్య, నాగరాజు, సైదులునాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు మంజూరు చేయాలని వినతి

బొమ్మలరామారం : మండలంలోని రాంలింగంపల్లి ఎర్రకుంట చౌరస్తా నుండి ఖాజీపేట్ చౌరస్తా వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావుకు శనివారం వినతి పత్రం సమర్పించారు. మండలంలోని జలాల్‌పూర్ సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రానికి ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తున్న మంత్రికి స్థానిక నాయకులు కలిసి సమస్యలను వివరించారు. డబుల్ రోడ్డు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా మంత్రి పద్మారావు హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎంపీపీ తిరుపతిరెడ్డి, సర్పంచ్ మోటె బాలమణిగట్టయ్య, ఎంపీటీసీ లక్ష్మి శంకర్, మహేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేష్ గౌడ్, మోతీరాం, శ్రీను, శంకర్ పాల్గొన్నారు.


మంత్రి పద్మారావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

వలిగొండ : కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందంటూ సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను మండల కేంద్రంలో శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వేముల మహేందర్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా పేదలకు ఏ మాత్రం లబ్ధి చేకూర్చలేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మద్దెల రాజయ్య, నాయకులు మెరుగు వెంకటేశం, పల్సం స్వామి, దొడ్డి భిక్షపతి, ఎడవెల్లి నర్సింహ, వరికుప్పల శంకరయ్య, ఇర్లపల్లి బోదయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు టీకాలు

వలిగొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడో శనివారం టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు టీకాలు వేశారు. అలాగే 9 నుంచి 15 సంవత్సరాల చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.

నేడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పర్యటన

వలిగొండ : టేకులసోమారంలో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి నేడు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డిలు హాజరవుతున్నట్టు పీఆర్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డిలు శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

కంఠమహేశ్వరస్వామికి చైర్మన్ పూజలు

భువనగిరిఅర్బన్ : మండలంలోని మాత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఉన్న శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయంలో శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గ్రామంలో ఉన్న గౌడకులస్తులందరూ పెద్ద ఎత్తున స్వామివారికి బోనాల పండుగను నిర్వహించారు. రాంపల్లి చంద్రం, చక్రయ్య, లింగం, సోములు, కృష్ణ, హరి తదితరులు పాల్గొన్నారు.



Zone Guide

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా సుజీవన్‌రావు


సుజీవన్‌రావు

తుర్కపల్లి : పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ ఎన్నికలు శుక్రవారం మండలంలోని ఎమ్మార్సీ కేంద్రంలో బ్యాలెట్ ప్రకియ ద్వారా నిర్వహించారు. అధ్యక్షుడిగా పి.సుజీవన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా పి.మాధవి. మహిళ ఉపాధ్యక్షురాలిగా ఎన్.పద్మవతి, అసోసియేట్ అధ్యక్షుడిగా మధుప్రకాశ్, ఉపాధ్యక్షుడిగా బి.రమేశ్, కార్యదర్శిగా వీరేశం, మహిళ కార్యదర్శిగా హిమబిందులను ఓటింగ్ ప్రకియ ద్వారా ఎన్నుకున్నారు. విద్యాసాగర్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, శేషగిరిరావు, నాయకులు మరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, నాగిరెడ్డి, మదన్‌మోహన్ పాల్గొన్నారు.

21న నూతన కమిటీ ఎన్నిక

భువనగిరిటౌన్ : ఈ నెల 21న భువనగిరి వడ్రంగి పారిశ్రామిక సహకార సంఘం భవనంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ భువనగిరి సంఘం నూతన కమిటీ ఎన్నుకుంటున్నట్టు ఆ సంఘం యాదాద్రిభువనగిరి జిల్లా కన్వీనర్ వడ్లకొండ ఉపేంద్రాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వడ్రంగి పారిశ్రామిక భవనంలో మధ్యాహ్నం రెండు గంటలకు ఈ కార్యవర్గం ఎన్నిక ఉంటుందన్నారు.

దివ్యాంగుడికి చేయూత

భూదాన్‌పోచంపల్లి : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల ఫొటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైలు ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకొన్న మండల కేంద్రానికి చెందిన గొట్టిముక్కుల రమేశ్ కుటుంబానికి రూ.10వేల ఫిక్సిడ్ డిపాజిట్ బాండ్‌తో పాటు 25 కిలోల బియ్యం, నూనె డబ్బాను అందజేశారు. ఏటా సామాజిక సేవలో భాగంగా ఆపదలో ఉన్నవారికి తమవంతు సహకారం అందిస్తున్నామని అసోషియేషన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దోర్నాల గణేశ్, సహాయ కార్యదర్శి కేమ విష్ణుమూర్తి, ఆడెపు భాస్కర్, గుద్దేటి పాండు, రత్నం, మల్లేశ్, నాగేశ్, వంశీ, బాలింగం, సంతోష్, రామకృష్ణ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

చందుపట్ల(భువనగిరి అర్బన్) : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన రైతు బాల్ద అయిలయ్య(75), వీరవెల్లి గ్రామానికి చెందిన రైతు తీగల నర్సయ్య(80) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు మృతుల కుటుంబాలకు చందుపట్ల పీఏసీఎస్ బ్యాంక్ సంఘ సభ్యుల డివిడెండ్ నిధి నుంచి ఒక్కొక్కరి రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బల్గూరి మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆర్.భిక్షపతి, సీఈఓ దంతూరి నర్సింహ, డైరెక్టర్లు నీల పార్వతమ్మ, రాములు, ఎల్లయ్య, నర్సింహ, రాములు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 21న జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు పిలుపునిచ్చారు. శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం భువనగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ రంగంలో పని చేస్తున్న కార్మికులకు సంబంధించి వెల్ఫేర్‌బోర్డులో పెండింగ్‌లో ఉన్న డెత్, అంగవైకల్యం, డెలివరి కేసులు, ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నాను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 21న అన్ని మండల కేంద్రాల్లో భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు ధర్నాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, సీస శ్రీనివాస్, చూగూరి నగేష్, మల్లేశం, యాదగిరిలు పాల్గొన్నారు.

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఋగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక

2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు

3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)

4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు

5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)

6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు

7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్

8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

9. ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసి 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బరౌని
4) ఖాఫీఖాన్

10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి

11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని

12. కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం – శార్ఙదేవుడు
2) మాన్‌సింగ్ – మనకుతుబల
3) మానస కవి – రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే

13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కుతుబ్‌షా, భగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి

14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ

15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) తుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ

16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మధుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని

17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్

18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి

19. 'ఇండియన్ మాకియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు

20. కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే

21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి

22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్

23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యూకస్ నికేటర్

24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు

25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక

26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్య పాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు

27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)

28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిత్రుడు 4) నాదముని

29. కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా – నాదస్వరం
3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే

30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్

31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్

32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు

33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు

34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోధ్‌పూర్ 4) ఉదయ్‌పూర్

35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు

36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా – విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే

38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం

39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం

40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)

41. 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది

42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు

43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయోలిన్ 3) షెహనాయ్
4) తబలా

44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య

45. సరైన జత ఏది?
1) బైశాఖి – పంజాబ్
2) ఓనం – కేరళ
3) దాండియారాస్ – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో

47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు

48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం

49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు

50. అశ్వమేధ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమత్ 2) చరమ
3) దద్రిక 4) అధివన

51. డోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ

52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు

53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్

54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇగ్నేషియస్ లయోలా
4) మార్టిన్ లూథర్

55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్తూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం

56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్ఠుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి

57. ఎన్సీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస

58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా

59. కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే

60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
1) చిదంబరం స్టేడియం
2) చిన్నస్వామి స్టేడియం
3) వాంఖడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.





Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(½)} + (9)^{(½)} = (?)^3 + \sqrt{8} - 340$
a) 7 b) 19 c) 18
d) 9 e) 22

2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
a) 40 b) 50 c) 25
d) 70 e) 80

3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
a) 15810 b) 18728
c) 16728 d) 14728
e) 12728

4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
a) 8 b) 3 c) 12
d) 16 e) None of these

5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
a) 548 b) 505 c) 620
d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178

6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
a) May b) March
c) April d) January
e) None of these


7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
a) A b) E c) D
d) F e) None of these

8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
a) January, March
b) March, April
c) April, May
d) January, February
e) None of these

9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
a) One b) Three
c) Two d) Four
e) None

10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
a) 8 % b) 10%
c) 15% d) 18%
e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
a) 2005 b) 2006
c) 2008 d) 2009
e) 2010

12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
a) 150% b) 250%
c) 450% d) 350%
e) None of these

13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
a) 32% b) 37%
c) 42% d) 46%
e) 29%

14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
a) 400 b) 1600
c) 1800 d) 900
e) None of these

15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
a) 7 : 8 b) 8 : 5
c) 5 : 8 d) 7 : 9
e) None of these

Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
a) 204 b) 180 c) 193
d) 191 e) 229

17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
a) 5 b) 8 c) 13
d) 12 e) 18

18. What is the number of students who like exactly two drinks out of the given three options?
a) 221 b) 223 c) 227
d) 229 e) 231

19. What is the number of students who like at least one drink?
a) 455 b) 465
c) 475 d) 485
e) 500

20. What is the number of students who like at least two drinks?
a) 232 b) 234
c) 236 d) 238
e) 240

21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
a) 8.30 a.m. b) 8.30 p.m.
c) 10.20 a.m. d) 10.20 p.m.
e) None of these

Key & Solutions

1. $8^{½} + 9^{½} = ?^3 + \sqrt{8} - 340$
3 + 340 = $?^3$
343 = $?^3$
? = 7 ***Ans: a***

2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
156 + ? + 26 = 252
? = 70 ***Ans: d***

3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
324 × 6 + 1849 × 7.5 = ?
? = 15811 ≅ 15810
Ans: a

4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
$\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
∴ ? = 8–5 ⇒ 3 ***Ans: b***

5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ?+181$
8 × 86 = ? + 181
688 = 181 + ?
? = 507 ≅ 505 ***Ans: b***

6. In April:
$= \frac{167}{187+146+130+326+167+180} \times 100$
$= \frac{167}{1136} \times 100 \cong 15\%$
Ans: c

7. For Only 'D' continuous increment available. ***Ans: c***

8. In January & February, kid's garments production is equal.
Ans: d

9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173
= 1106
25% ⇒ ¼ × 1106 = 277
Only company 'D' has more than 277 ***Ans: a***

10. Required % $= \frac{180-160}{180} \times 100\%$
= 11.11% ***Ans: e***

11. In 2005,
Difference = 250 – 200 = 50
In 2006,
Difference = 250 – 150 = 100
In 2007,
Difference = 400 – 100 = 300
In 2008,
Difference = 350 – 200 = 150
In 2009,
Difference = 400 – 300 = 100
In 2010,
Difference = 500 – 250 = 250
Ans: c


12. Req.% $= \frac{350-100}{100} \times 100 = 250\%$
Ans: b

13. Req.% $= \frac{250+300}{150+300+250+200+450+350} \times 100$
≅ 32% ***Ans: a***

14. Required average
$= \frac{200+250+100+350+400+500}{6}$
$= \frac{1800}{6} = 300$
Ans: e

15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
7 : 8 ***Ans: a***

16. Number of students who do not like any drink = 7% ⇒ 35
Total students ⇒ 100%
$\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



No. of students who only like milk = 191 ***Ans: d***


17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***

18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***

19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***

20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236
Ans: c

21.



Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
∴ Remaining distance = 30 km
time $= \frac{30}{40+50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
= 20 min
∴ They meet at 10:20 a.m.
Ans: c

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



జూ



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T




కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది






గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

అంకెలు కలపండి.. రంగులు వేయండి



ఉద్యోగులకు వృత్తి నైపుణ్యత

- కేంద్ర ప్రభుత్వ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ
- స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో నిర్వహణ



శిక్షణ పొందుతున్న అధికారులు

భూదాన్‌పోచంపల్లి (భువనగిరి) :

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పరుగులు పెడుతుంది. అంతేవేగంతో ప్రజలకు సత్వర సేవ లందించాల్సిన అవసరం ఏర్పడింది. దాంతో ఉద్యోగులపై పని ఒత్తిడి పెరిగింది. కానీ మారుతున్న సాంకేతిక సేవలను అందిపుచ్చుకొని సమయ పాలన పాటిస్తే ఒత్తిడిని జయించి ప్రజలకు మెరుగైన సేవలు ఎలా అందించవచ్చునో జాతీయ శిక్షణ విధానం (ఎన్‌టీపీ)–2012 ఒక పాలసీని తీసుకొచ్చింది. దానిని కేంద్ర ప్రభుత్వ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్ట్ కింద కొన్ని రాష్ట్రాలను ఎంపిక చేసి ఉద్యోగులకు శిక్షణ ఇస్తుంది. మొదటి విడతలో హర్యానా, తమిళనాడు, మహారాష్ట్ర, అస్సాం, పశ్చిమబెంగాల్, తెలంగాణ రాష్ట్రాలలో ఉద్యోగులకు శిక్షణ ఇస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రథమంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులకు భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పురంలోని స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో మూడు రోజుల పాటు విజయవంతంగా శిక్షణ తరగతులను నిర్వహించారు.

15 అంశాలలో (మాడ్యుల్స్) శిక్షణ

జిల్లాలోని అన్ని శాఖల నుంచి ఒక్కో రోజు వంద మందిని ఎంపిక చేసి మూడు రోజుల పాటు 3 వందల మందికి ఇ–లెర్నింగ్ మాడ్యుల్‌పై 15 అంశాలలో శిక్షణ ఇచ్చారు. ప్రొజెక్టర్ ద్వారా వివరిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. అలాగే అవసరమైన మెటీరియల్స్‌ను కూడా అందజేశారు. అంతే కాక కంప్యూటర్ ద్వారా శిక్షణ ఇచ్చారు. కాగా శిక్షణ ఇచ్చిన మాడ్యుల్స్ ఇవే..

- లక్ష్య నిర్దేశం
- వ్యక్తిగత, సంస్థాగత పరమైన విలువలు
- సమయపాలన పాటించడం
- ఒత్తిడిని జయించడం
- నాయకత్వ లక్షణాలు
- టీమ్ నిర్మాణం
- సమస్యల పరిష్కారం, చర్చలు, నిర్ణయాలు కమ్యూనికేషన్
- విరుద్ధ పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యం భావోద్వేగాలను నియంత్రించుకొని సేవలందించడం
- వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ప్రభావశీలంగా ఉండటం
- కిందిస్థాయి సిబ్బందిని ప్రోత్సహించడం
- సమాచార హక్కు చట్టం
- ప్రభుత్వ లావాదేవీల వ్యవహార శైలి
- ఆర్థిక గణాంకాల నిర్వహణ
- యూజర్ నేమ్, పాస్‌వర్డ్...

కాగా జిల్లాలోని ఒక్కో రోజు వంద మంది చొప్పున మూడు రోజుల పాటు 300 మందికి శిక్షణ ఇచ్చారు. అయితే పైన చూపిన 15 మాడ్యుల్స్‌పై పూర్తి స్థాయి అవగాహన పెంపొందించుకోవడం కోసం 60 రోజుల సమయం ఇచ్చారు. ప్రతిఒక్కరికీ యూజర్ నేమ్, పాస్‌వర్డ్‌ను అందజేశారు. వీరు ఆన్‌లైన్ ఇ–లెర్నింగ్ కోసం తమకు వీలు దొరికినప్పుడల్లా ఆన్‌లైన్ ద్వారా లాగిన్ అయి నిర్ణీత గడువులో స్వయంగా శిక్షణ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది.

పాల్గొన్నది ఎవరంటే...

ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంఈఓలు, ఏఓలు, గురుకుల, జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఇతర శాఖల అధికారులు శిక్షణ పొందారు. మూడు రోజుల శిక్షణలో కలెక్టర్ అనితారామచంద్రన్, జాయింట్ కలెక్టర్ రవినాయక్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ ప్రియాంక పాల్గొని ఉద్యోగులకు మార్గదర్శకం చేశారు. వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి పలు సూచనలు చేశారు.

మెరుగైన సేవలందించొచ్చు



ప్రజలకు వేగంగా మెరుగైన సేవలు ఎలా అందించవచ్చునో ఈ శిక్షణ దోహదపడుతుంది. వయస్సు, ఉద్యోగంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. మూడు రోజుల శిక్షణలో సమయపాలన పాటించి ఒత్తిడిని, భావోద్వేగాలను జయించి ఉన్నంతలో మెరుగైన సేవలు అందించడానికి దోహదపడుతుంది.

– సూరజ్‌కుమార్, ఆర్డీఓ చౌటుప్పల్

శిక్షణతో చాలా ఉపయోగం



ప్రజలకు వేగంగా మెరుగైన సేవలు ఎలా అందించవచ్చునో ఈ శిక్షణ దోహదపడుతుంది. వయస్సు, ఉద్యోగంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. మూడు రోజుల శిక్షణలో సమయపాలన పాటించి ఒత్తిడిని, భావోద్వేగాలను జయించి ఉన్నంతలో మెరుగైన సేవలు అందించడానికి దోహదపడుతుంది.

– సూరజ్‌కుమార్, ఆర్డీఓ చౌటుప్పల్

20 ఏళ్ల సర్వీస్‌లో చూడలేదు..



తన 20 ఏళ్ల సర్వీస్‌లో ఇలాంటి శిక్షణ తరగతులను చూడలేదు. మారుతున్న కాలాగుణంగా ఎలా త్వరితగతిన సేవలందించాలో పూర్తిగా అవగాహన అయ్యింది. ముఖ్యంగా సమయపాలన, అడ్మినిస్ట్రేషన్ పట్టు పెంచుకునేలా శిక్షణ దోహదపడ్డది. నేర్చుకొంటుంటే ఇంకా తెలుసుకోవాలనిపించింది. సమయం పొడిగిస్తే బాగుండునని అనిపించింది.

– కృష్ణప్రియ, ఎక్సైజ్ సూపరింటెండెంట్

చాలా నేర్చుకున్నా..



ప్రజలకు తక్కువ సమయంలో త్వరిగతిన ఎక్కువ సేవలు ఎలా అందించవచ్చునో శిక్షణ ద్వారా తెలుసుకున్న. అంతేకాక ఒత్తిడి జయించడానికి, సమయపాలనపై అవగాహన కల్గింది. మాడ్యుల్‌లో రూపొందించిన 15 అంశాల పట్ల అవగాహన పెంపొందించుకుంటే ఎంతటి క్లిష్టమైన సమస్యనైనా పరిష్కరించవచ్చు.

– శ్రీనివాస్, తహసీల్దార్, సంస్థాన్‌నారాయణపురం

ప్రజల అభిమానాలను చూరగొనాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

భూదాన్‌పోచంపల్లి : ప్రజలకు అంకితభావంతో సేవ లందించి వారి ఆదరాభిమానాలను చూరగొనాలని కలెక్టర్ అనితా రామచంద్రన్ అధికారులను కోరారు. మండలంలోని జలాల్‌పురంలోని స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో జిల్లా ప్రణాళిక సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని అధికారులకు ఇ–లెర్నింగ్ మాడ్యుల్స్‌పై మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఈ ముగింపు సమావేశానికి కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. కొందరు అధికారులు చిన్న పనులకు కూడా ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకొంటున్నారని, అది మంచి పద్ధతి కాదన్నారు. మన స్థాయిలో చేయగల్గిన పనులను వెంటనే చేయాలని సూచించారు. మరి కొందరు ఐదొందలు, వెయ్యి రూపాయలకు ఆశపడి అవినీతికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు లేక చాలా మంది యువత అల్లాడుతున్నారని గుర్తించాలని సూచించారు. ఇటీవల జరిగిన స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మన జిల్లాకు ఉత్తమ అవార్డు రాలేదని ఎమ్మెల్యేలు అడిగారని, మన సేవలను ప్రభుత్వమే గుర్తించి అవార్డు ఇవ్వాలనే ఉద్దేశంతో తాను దరఖాస్తు చేయలేదని చెప్పారు. జిల్లా ప్రణాళిక అధికారి డాక్టర్ ఎస్. సురేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీఈఓ రోహిణి, చౌటుప్పల్ ఆర్డీఓ సూరజ్‌కుమార్, జిల్లా గణాంక అధికారిణి సంధ్యారాణి, డీటీఓ మల్లేశ్వరి, జిల్లా మత్స్య పరిశ్రమశాఖ అధికారిణి సుకీర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారిణి సారిక, పరిశ్రమ జీఎం ప్రసన్నకుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ, స్థానిక ఏఎస్ఓ నర్సిరెడ్డి, ఆర్‌వ రాజేంద్రప్రసాద్‌తో పాటు వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

యాదగిరికొండపై భక్తుల రద్దీ



స్వామికి హారతినిస్తున్న అర్చకుడు



భక్తులతో నిండిన క్యూలైన్లు

యాదగిరికొండ (ఆలేరు) : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం భక్తుల రద్దీపెరిగింది. దీంతో ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఆలయ పరిసరాలు, క్యూలైన్లు, గర్భాలయం తదితర ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. దాంతో కొండపైకి భారీ వాహనాలను అనుమతించలేదు. స్వామివారి దైవదర్శనానికి సుమారు 3 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. దాదాపు 15 వేల మంది దర్శించుకున్నారని దేవస్థానం అధికారులు పేర్కొన్నారు. ఆర్టీసీ యాజమాన్యం మూడు మినీ బస్సులను నడిపింది. దేవస్థానానికి వివిధ విభాగాల నుంచి రూ.18,00,175 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

ఆలయంలో శ్రావణ మాస పూజలు

యాదగిరికొండ (ఆలేరు) : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శ్రావణ శనివారం సందర్భంగా స్వామి అమ్మవార్లకు తులసీ అర్చనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి పోటీలు పడ్డారు. అలాగే ప్రతి నిత్యం జరిగే సుదర్శనయాగంను వేద మంత్రాలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేక పీఠాన్ని ఏర్పాటు చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. నిత్య కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆంజనేయ స్వామికి సిందూరంతో అలంకారం చేశారు. శివాలయంలో స్వామి వారికి ప్రత్యేకంగా రుద్రం, నమకం, చమకం, సహితంగా మహాన్యాస పూర్వకంగా అభిషేకించి అనేక రకాలైన పుష్పాలతో శోభాయమానంగా అలంకారం చేశారు. లక్ష్మీనరసింహాచార్యులు, కారంపూడి నరసింహాచార్యులు, దోర్బలభాస్కరశర్మ పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న డాక్టర్ లక్ష్మణ్



లక్ష్మణ్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకులు

యాదగిరికొండ (ఆలేరు) : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు కారంపూడి నరసింహాచార్యులు, అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, రంగాచార్యులు, అధికారులు దోర్బల భాస్కర శర్మ, రఘు, సింహాచార్యులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

భువనగిరిటౌన్ : 2017–18 షెడ్యూల్డ్ తెగల రాయితీ పథకాలకు ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని మాడా ట్రైకార్ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని గిరిజన లబ్ధిదారులకు షెడ్యూల్డ్ తెగల ఆర్థిక సహకార సంస్థ లిమిటెడ్ (ట్రైకార్) రాయితీ రుణాలు ఇస్తుందని పేర్కొన్నారు. ఇందుకు సెప్టెంబర్ 15వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. వివరాలకు obmms. cgg. gov. in దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

హలో సాక్షి..
ఆలేరు 9948538525
ఆలేరు రూరల్ 9912195211
రాజాపేట 9490045662
ఆత్మకూర్ (ఎం) 7995650189
మోత్కూరు 9010047488
యాదగిరిగుట్ట 9966783815
యాదగిరికొండ 9010133004
అడ్డగూడూరు 9908516285
మోటకొండూరు 9703964689





మోత్కూరు : మండల కేంద్రంలోని పెద్ద చెరువులోకి వచ్చే బృందావన్ కాల్వ కల్వర్టు వద్ద ఉన్న టెలిఫోన్ స్తంభం ఒరిగిపోయి కూలడానికి సిద్ధంగా ఉంది. కాల్వలో స్తంభం పడి పోతే టెలిఫోన్ లైన్లు స్తంభించిపోయే అవకాశం ఉంది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99485 38525

30 పడకల స్థాయికి పెరిగేనా?

- 20 సంవత్సరాలుగా పోరాటం
- అమలు కాని హామీలు

మోత్కూరు :

మోత్కూరులో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని సుమారు 20 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు పోరాడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు కూడా ఎన్నో హామీలు ఇచ్చారు. కానీ అమలుకు నోచుకోవడం లేదు. మోత్కూరు మండల కేంద్రానికి చుట్టూ 50 కి.మీ పరిధిలో ఎక్కడా ప్రభుత్వ, ప్రైవేటు పెద్దాసుపత్రులు లేవు. దీంతో సరైన వైద్య సౌకర్యాలు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మోత్కూరులోని 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు, ఇక్కడికి వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా ఇంత వరకు కార్య రూపం దాల్చలేదు. మోత్కూరు పీహెచ్‌సీలో కనీసం పోస్టుమార్టం సౌకర్యం కూడా లేదు. ఇక్కడ కమ్యూనిటీ హెల్త్ ఆస్పత్రి స్థాయికి పెంచాలని కోరుతున్నారు. దీంతో ఒక సివిల్ సర్జన్, అనస్థీషియన్, పిల్ల వైద్యుడు, గైనకాలజిస్ట్, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బందిని నియమించే అవకాశం కలుగుతుంది. దీంతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



మోత్కూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలి



సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి 30 పడకల కమ్యూనిటీ హెల్త్ ఆస్పత్రి స్థాయికి పెంచాలి. గతంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రులు మండల కేంద్రంలోని పీహెచ్‌సీను 30 పడకల ఆస్పత్రిగా చేస్తామని చేసిన హామీలను అమలు చేయాలని కోరుతున్నాము.

– చింతల వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు

న్యూస్ బాక్స్

బెంచీల బహూకరణ

ఆలేరు : ఆలేరులోని ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అదే పాఠశాలకు రూ.50 వేల విలువ గల బెంచీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసి సంతోష్, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు శివకుమార్, భాస్కర్‌రెడ్డి, బీఆర్ రాజు, మోహన్‌రెడ్డి, మల్లేశం, రమేశ్, వడ్డేపల్లి వెంకటేశ్ పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి



ఆలేరు : రైతు సంక్షేమం కోసం స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలుచేసి కనీస వేతనం అందించాలన్నారు. జీఎస్టీ వల్ల మధ్యతరగతి ప్రజలకు మరింత నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. దూసరి సత్తయ్య, జూకంటి పౌల్, సూదగాని సత్యరాజయ్య, దూపటి వెంకటేశ్, వడ్డెమాన్ శ్రీనివాసులు, కళ్లెం కిష్టయ్య పాల్గొన్నారు.

గోరక్షా గర్జన పోస్టర్ల ఆవిష్కరణ

రాజాపేట : ఈనెల 23న భువనగిరిలోని వైఎస్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్న గోరక్షా గర్జన పోస్టర్లను శనివారం మండల కేంద్రంలో హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి నాయకులు ఆవిష్కరించారు. పబ్బోజు శ్రీనివాస్, పులిగిల్ల నర్సింహులు, ఎర్రగోకుల హనుమంతు, సంగెం మధు, ఆంజనేయులు, మల్లేశం పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరణ

మోటకొండూర్ : మండల పరిధిలోని కాటేపల్లి, చాడ గ్రామంలోని భూసమస్యలను పరిష్కరించేందుకు శనివారం ఆర్‌ఐ యాదగిరి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కాటేపల్లి గ్రామంలో 15 పాతీ దరఖాస్తులకు గాను ఆరు, చాడగ్రామ పరిధిలోని 30 దరఖాస్తులకు గాను 15 విచారణ పూర్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్‌లు ఏనుగు లక్ష్మీనాగిరెడ్డి, ఏలూరి కవితవెంకటేష్, వీఆర్వోలు బాలకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేంద్ర విధానాలు మార్చుకోవాలి

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మోత్కూరు మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని, గోరక్షణ పేరుతో దళితులపై దాడులకు బీజేపీ అనుబంధ సంఘాలు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, బొడ్డుపల్లి మైసయ్య, కూర్మెళ్ల రాములు, బరిగెల నారాయణ, కూర్మెళ్ల సైదులు, ఆనంద్, కూర్మెళ్ల నర్సింహ పాల్గొన్నారు.

మోటకొండూర్‌లో..

మోటకొండూర్ : పీఎం మోదీ అవలంబిస్తున్న మతతత్వ విధానాలను మానుకోవాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. జయరాములు, కొల్లూరి పాండు, భైరపాక ఇస్తారి, సర్వయ్య, దుంప సుదర్శన్, సాయిలు పాల్గొన్నారు.

తట్టు నిర్మూలనకు కృషి చేయాలి



విద్యార్థికి టీకాను వేస్తున్న ఎంపీటీసీ వినోద్

యాదగిరిగుట్ట : తట్టు, రూబెల్లా వ్యాధిని పూర్తి స్థాయిలో నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యాదగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ రాంజేందర్, ఎంపీటీసీ కైరంకొండ వినోద్, శ్రీగౌతమ్ హైస్కూల్ కరస్పాండెంట్ మిర్యాల దుర్గా ప్రసాద్ అన్నారు. స్థానిక పాఠశాల ఆవరణలో శనివారం తట్టు, రూబెల్లా టీకాలను విద్యార్థులకు వేసిన సందర్భంగా మాట్లాడారు.

కొనసాగుతున్న 'తపాలా' సమ్మె

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల వ్యతిరేక విధానాలకు నిరసనగా మోత్కూరు సబ్‌పోస్టాఫీసు ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి నాల్గోవ రోజుకు చేరింది. సమ్మెలో పాల్గొని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి బొడ్డుపల్లి మైసయ్య సమ్మెలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఉద్యోగులకు అన్యాయం జరిగే నిర్ణయాలను ప్రభుత్వం విరమించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపాలా గ్రామీణ ఉద్యోగ సంఘం నాయకులు కె.మల్లయ్య, ఎండీ. మౌలానా, ఎండీ. జమాలొద్దీన్, ఎల్.నర్సయ్య, ఉప్పలయ్య, వెంకటాచారి, సందీప్, నర్సయ్య పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి



మోత్కూరు : మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీకళాశాల ఏర్పాటు చేయాలి. మండల పరిధిలో రెండు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. పేద, మధ్య తరగతి విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో ఆర్థిక భారంతో చదవలేకపోతున్నారు. గత సంవత్సరం కళాశాల ఏర్పాటు కోసం అధికారులు సన్నహాలు చేసి అమలు చేయలేక పోయారు.

- మందుల సురేష్, మోత్కూరు


కాల్వలు నిర్వహించాలి



మోత్కూరు : మండల కేంద్రంలోని అంగడిబజార్‌లో డ్రైనేజీ కాల్వలు నిర్మించాలి. ఆంజనేయస్వామి దేవాలయం, మజీద్, యూపీఎస్ వీధుల్లో సీసీరోడ్లు వేయడంతో పాత కాల్వలు దెబ్బ తిన్నాయి. దీంతో మురుగునీరు నివాస గృహాల్లోకి వెళ్తున్నాయి. నూతనంగా నిర్మించేవి వరద వెళ్లే విధంగా నిర్మించాలి.

- బోయిని యాకు, మోత్కూరు

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



ఆటో బోల్తా.. ఐదుగురికి గాయాలు

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూర్ సమీపంలో ఆటో బోల్తా పడి ఐదు గురికి స్వల్ప గాయాలైన సంఘటన శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా చేర్యాలకు చెందిన ఎల్లమ్మ, వెంకటమ్మ, కిష్టయ్య, యాదగిరి, భవాని ఆటోలో శుక్రవారం సాయంత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్ర దర్శనానికి వచ్చారు. దర్శన అనంతరం శనివారం మధ్యాహ్నం స్వగ్రహానికి తిరుగు ప్రయాణం అయ్యారు. దీంతో పెద్దకందుకూర్ దాటగానే జాతీయ రహదారిపై ఆటో బోల్తా కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న వీరికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో ఆలేరు ఆస్పత్రికి వైద్యం కోసం తరలించారు.

ఉత్తమ ఉద్యోగికి సన్మానం

ఆలేరు : పంద్రాగస్టు వేడుకల్లో జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ఇటీవల సన్మానాన్ని పొందిన ఆలేరు సబ్‌ట్రెజరీ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఎండీ. ఖదీర్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉద్యోగులు, తెలంగాణ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఓ లక్ష్మణ్, పోతుగంటి రాజయ్య, ఐత నాగయ్య, బొమ్మకంటి బాలరాజు, క్లెం సత్తయ్య, రాజమల్లయ్య, సోమయ్య, శ్రీనివాసరావు, కృష్ణ, సర్వేశ్, శోభ పాల్గొన్నారు.

శనిత్రయోదశి పూజలు

యాదగిరిగుట్ట : శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శ్రీ షిర్డీ సాయినాథుడి ఆలయంలో శని త్రయోదశి పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పూజల్లో భాగంగా ఉదయం శనేశ్వర అభిషేకములు, శనికి నువ్వుల నూనె అభిషేకం, చిరుధాన్యం, అధిత్యాధి నవగ్రహ పూజలు జరిపారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

యాదగిరిగుట్ట : పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని యాదగిరిగుట్ట సర్పంచ్ బూడిద స్వామి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని యాదగిరిపల్లి ఎస్సీ కాలనీలో శనివారం పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవడానికి పరిసరాల్లో చెత్తను తొలగించుకోవాలని కోరారు. ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్‌గౌడ్, వార్డు సభ్యులు ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

యాదగిరిగుట్ట : గోరక్షణ పేరుతో ముస్లిం, మైనార్టీ, దళితులను చంపడానికి బీజేపీ కొందరు వ్యక్తులను పెంచి పోషిస్తుందని సీపీఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టిగౌడ్ అన్నారు. యాదగిరిగుట్టలో శనివారం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. రాంచందర్, స్వామి,సత్యనారాయణ, మేడి అయిలయ్య, కొత్తపల్లి రమేష్ పాల్గొన్నారు.



మంచినీరు వృథా

మోటకొండూర్ : మండల పరిధిలోని చందేపల్లి గ్రామంలో మిషన్ భగీరథ జలాల పంపిణీకి బిగించిన పైపులైన్‌ల నుంచి గత వారం రోజులుగా నీరు వృథాగా పోతుంది. అయినా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవటం లేదు. దీంతో నీరు రోడ్లపై ప్రవహిస్తుంది. గోదావరి జలాలు వృథాగా పోకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

మోత్కూరు : మోత్కూరు మండల కేంద్రంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొడిశాల రమేష్, గుండు శ్రీను, జిక్కి, మందుల సురేష్, కూరెళ్ల రాజు, కూరెళ్ల విష్ణు, శేఖరాచారి, శ్రీకాంత్, వెంకటేష్, నాగరాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

రాజాపేట : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని రాజాపేట మండల కేంద్రంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు బిర్రు సురేష్, ఎలగందుల శ్రీను, సిద్దు, పెంట రాజు, నర్సింహులు, కటుకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడ్డగూడూరులో..

అడ్డగూడూరు : ప్రపంచఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అడ్డగూడూరు మండల ఫొటోగ్రఫీ అధ్యక్షుడు కండియం నాగయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ ఫొటోలు చిరకాలం ఉంటాయన్నారు. ఉపాధ్యక్షుడు శామల సురేందర్, ప్రధాన కార్యదర్శి సమ్మెటి స్వామి, కోశాధికారి దయాకర్, మారోజు మల్లయ్య, చింత ప్రవీన్, నాగరాజు, మధు, నరేష్ పాల్గొన్నారు.



అడ్డగూడూరు : నినాదాలు చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

యాదగిరికొండపై..

యాదగిరికొండ : ప్రపంచ ఫొటోగ్రాఫిక్ దినోత్సవం సందర్భంగా గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న గోర్ల నవీన్ కుమార్‌ను యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ నరసింహమూర్తి, తెలంగాణ దేవాలయ ఉద్యోగుల చైర్మన్ గజ్వేల్ రమేష్‌బాబుతో పాటు స్థానిక విలేకరులు శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విలేకరులు ఉపేందర్‌గౌడ్, కైరంకొండ నవీన్, ప్రభాకర్‌గౌడ్, సహదేవ్, ప్రభాకర్‌రెడ్డి, బాను, ఆరుట్ల వేణుగోపాలాచార్యులు, పుష్పగిరి, భాస్కరాచార్యులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ సమోదు

ఆలేరు : మండలంలోని గుండ్లగూడెం, శ్రీనివాసపురం, కొలనుపాక, శారాజీపేట, ఆలేరు పాఠశాలల్లో శనివారం టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, సీపీఎస్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాంత్, రాజుకుమార్, భాస్కర్, సత్యనారాయణ, యోగేశ్వరరావు పాల్గొన్నారు.

‘బుర్రి శ్రీనివాస్‌రెడ్డిని శిక్షించాలి’

అడ్డగూడూరు : నల్లగొండలో ఇటీవల ఓ టీవీ ప్రతినిధిపై మున్సిపల్ వైస్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దాడిచేయడం అమానుషమని, ఆయనపై వెంటనే చర్య తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. బాలకృష్ణ, మల్లయ్యచారి, రాజశేఖర్, నాగయ్య, ప్రవీణ్, మధు, పరమేశ్ పాల్గొన్నారు.

‘బహుజనుల నేత సర్వాయి పాపన్న’

యాదగిరిగుట్ట : సామ్రాజ్యవాద, భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమించిన మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి కలకుంట్ల బాల్‌నర్సయ్యగౌడ్ అన్నారు. సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణంలోని గౌడ సంఘ భవనం వద్ద పాపన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని కృష్ణ గౌడ్, నాయకులు పెలిమెల్లి వెంకటేష్, బందారపు భిక్షపతి, పెలిమెల్లి వీరస్వామిగౌడ్,బాలయ్య, నాగయ్య పాల్గొన్నారు.

‘అండర్‌పాస్ బ్రిడ్జిలు నిర్మించాలి’

ఆలేరు : ఆలేరు మీదుగా వెళ్లే బైపాస్ రోడ్డులో అండర్‌పాస్ బ్రిడ్జిలను నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి చెక్క వెంకటేశం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అండర్‌పాస్ బ్రిడ్జిలు నిర్మించకుంటే నిత్యం ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. శ్రీను, జూకంటి సిద్దులు, శ్రీనివాసు, కుమార్, బాలమల్లేశ్, సిద్దులు, వెంకటయ్య పాల్గొన్నారు.

బొడ్డుగూడెంలో చోరీ

అడ్డగూడూరు : మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామానికి చెందిన కేసారపు చిన్న ప్రతాప్‌రెడ్డి ఇంటో దొంగలు పడి 18 తులాల బంగారం చోరీ చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం చిన్న ప్రతాప్‌రెడ్డి శనివారం ఉదయం పొలం పనులకు వెళ్లి మధ్యాహ్నం వచ్చారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తాళం తీసిన దొంగలు బీరువాలోని రూ.10 వేలు, 18 తులాల బంగారం, 20 తులాల వెండిని దొంగిలించారు. దాంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

Zone Guide

దూరవిద్యలో ప్రవేశానికి 30 వరకు గడువు

మోత్కూరు : నాగార్జున యూనివర్సిటీ దూర విద్యా కేంద్రంలోని ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఈనెల 30వ తేదీ వరకు గడువు ఉందని మోత్కూరులోని సాయిరాం డిగ్రీ కళాశాల అధ్యాయనకేంద్రం కోఆర్డినేటర్ కప్పయాకేష్, ప్రిన్సిపాల్ బుక్కకమలాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దూరవిద్య పీజీ కోర్సుల్లో కెమిస్ట్రీ, జువాలజీ, ఫిజిక్స్, మ్యాస్, ఎంఎస్‌డబ్ల్యూ, అకౌంటింగ్, బ్యాంకింగ్, తెలుగు, ఇంగ్లిష్, ఎంపీసీ, బీజెడ్సీ, బీఎల్‌ఐసీ, బీఏ, బీకాం కోర్సులకు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ , ప్రైవేట్ ఉద్యోగులు, రెగ్యులర్‌గా చదువుకోని వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సెల్‌నెంబర్ 9985519124, 9014428624 సంప్రదించాలని కోరారు.

నేడు సబ్‌స్టేషన్ ట్రయల్ రన్

ఆత్మకూరు(ఎం) : మండలంలో ఐదవ సబ్‌స్టేషన్‌గా మండలంలోని కప్రాయపెల్లిలో నిర్మించతలపెట్టిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేసుకుని నేడు ట్రయల్ రన్ చేయడానికి సిద్ధంగా ఉంది. విద్యుత్ అధికలోడు వల్ల తరుచూ ట్రిప్ అవుతుండటంతో మండలంలోని రహీంఖాన్‌పేట, కప్రాయపెల్లి, తుర్కలశాపూర్, ఉప్పలపహాడ్, పోతిరెడ్డిపల్లె, మోదుబావిగూడెం గ్రామాల రైతులు ఇబ్బందులు పడే వారు. దీంతో సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం రూ. 1.29 కోట్ల నిధులను మంజూరు చేసింది. 2015 మే నెలలో నిర్మాణ పనులను ప్రారంభించిపూర్తి చేశారు.

గౌడ సంఘ కార్యవర్గం ఎన్నిక

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని న్యాగుండ్లపల్లి గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నట్లు కో ఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ మురళి తెలిపారు. అధ్యక్షుడిగా బందారపు మల్లేశం, ఉపాధ్యక్షుడిగా గుండ్లపల్లి ప్రశాంత్, కార్యదర్శిగా గుండు సాయిలు, డైరెక్టర్లుగా సూదగాని కేశవులు, ఆరే ఆంజనేయులు, గంధమల్ల మల్లేష్, పెలిమెల్లి రవి, అనంతుల మల్లేశం, గడ్డమీది కృష్ణను ఎన్నుకున్నారు.

ఇంటర్వ్యూ

ఫజలొద్దీన్

అంశం : ఉపాధి

ఎక్సైజ్ ఎస్‌ఐ



మోత్కూరు : సారా తయారు చేసి, విక్రయించి కేసులు నమోదై, ప్రస్తుతం వాటిని మానివేసిన వారికి ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనందిస్తుందని ఎక్సైజ్ ఎస్‌ఐ ఎండీ.ఫజలొద్దీన్ తెలిపారు. ఈ వివరాలను ఆయన తెలిపారు.

సాక్షి : ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఏయే మండలాలు వస్తాయి?

ఎస్‌ఐ : మోత్కూరు సర్కిల్ పరిధిలో మోత్కూరు, ఆత్మకూరు, అడ్డగూడూర్, వలిగొండ మండలాలు ఉన్నాయి.

సాక్షి : కేసుల పరిస్థితి ఏమిటి?

ఎస్‌ఐ : 282 మందిపై 640 కేసులు నమోదు అయ్యాయి. 4382 లీటర్ల సారా పట్టుకున్నాం.

సాక్షి : బైండోవర్ కేసులు ఎన్ని నమోదు చేశారు ?

ఎస్‌ఐ : 271 మందిని బైండోవర్ చేశాము. 213 కేసులు లోక్ అదాలత్‌తో కొట్టివేశారు.

సాక్షి : సారా అమ్మకాలు మానివేసిన వారికి జీవనోపాధి ఎలా కల్పిస్తున్నారు ?

ఎస్‌ఐ : రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా, బాధిత వ్యక్తుల పునరావాస పథకం చేపట్టింది. డెయిరీ, షీప్, చికెన్‌సెంటర్, టెంట్‌హౌస్, కిరాణం, జనరల్‌స్టోర్, ఎంపోరియంకు రూ. రెండు లక్షల వరకు రుణం అందజేస్తున్నాము.

సాక్షి : ఈ పథకం కింద ఎంతమందికి ఉపాధి కల్పించారు?

ఎస్‌ఐ : 11 మందిని గుర్తించాము. ఒక ఎస్సీ, 10 బీసీ కార్పొరేషన్ల నుంచి ఉపాధి యూనిట్లు మంజూరయ్యాయి.



సంస్థాన్ నారాయణపురం : మండలంలోని శేరిగూడెం నుంచి దేశ్యతండాకు వెళ్లే రహదారిపై మట్టి కుప్పలు పోసి సరిగ్గా చదును చేయలేదు. దీంతో అక్కడి నుంచి ప్రయాణం చేయడం ఇబ్బందిగా మారింది.

-ఫొటో పంపిన వారు: కరంతోతు రాజేందర్, దేశ్యతండా

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 97053 46241

ప్రయాణం సాగేదెలా..

- అధ్వానంగా వావిళ్లపల్లి –గట్టుప్పల్ లింకు రోడ్డు
- రోడ్డు నిర్మాణంతో తగ్గనున్న దూరం

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని వావిళ్లపల్లి గ్రామం నుంచి నల్లగొండ జిల్లాలోని చండూరు మండలం గట్టుప్పలకు వెళ్లే లింకు రోడ్డు అధ్వానంగా తయారైంది. రోడ్డంతా కంకర తేలి, గుంతలమయంగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో దారి కనిపించడం లేదు. దీంతో వాహనదారులకు కంప ముళ్లు తగిలి గాయాలపాలవుతున్నారు. కంకర రాళ్లు తేలడంతో వాహనాల టైర్లు పగలడం, పంక్చర్లు అవుతున్నాయని వాహనాదారులు ఆరోపిస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ఉపాధి హామీ పథకం క్రింద మట్టి రోడ్డు వేశారు. ఆ తరువాత రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించారు. వినతులు విన్నపాలుగా మారిన రోడ్డు పరిస్థితిలో ఏ మార్పు రాలేదు.



కంపచెట్లతో మూసుకుపోయిన వావిళ్లపల్లి -గట్టుప్పల్ లింకు రోడ్డు

తగ్గనున్న దూరం..

మండలంలోని వావిళ్లపల్లి గ్రామం నుంచి గట్టుప్పలకు వెళ్లే రోడ్డును బీటీగా మారిస్తే 5 కి.మీ దూరం తగ్గుతుంది. వావిళ్లపల్లి నుంచి చిల్లాపురం, లచ్చమ్మగూడెం మీదుగా గట్టుప్పల్‌కు వెళ్తే 9 కి.మీటర్లు ఉంటుంది. వావిళ్లపల్లి నుంచి లింకు రోడ్డునుంచి గట్టుప్పల్‌కు వెళ్తే 4 కి.మీటర్లు ఉంటుంది. ఈ రోడ్డు బీటీగా మారితే 5 కి.మీటర్లు దూరం తగ్గడంతో పాటు సమయం, రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయి.

న్యూస్ బాక్స్

సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్ : సీఎం సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రానికి చెందిన చిరువెళ్ల యశోదమ్మకు మంజూరైన రూ. 28వేల సీఎం సహాయ నిధి చెక్కును శనివారం మండల కేంద్రంలో ఆయన బాధితురాలికి అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్, చిరందాసు ధనుంజయ్య, ఊడుగు మల్లేష్, వర్కాల రవి, వీరమళ్ల సత్తయ్య, శంకర్, సత్యనారాయణ, రవీందర్, మునుకుంట్ల జంగయ్య పాల్గొన్నారు.

గీత వృత్తిని కుటీర పరిశ్రమగా గుర్తించాలి



ఆరెగూడెంలో నివాళులర్పిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : గీత వృత్తిని కుటీర పరిశ్రమగా గుర్తించాలని గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముప్పిడి సైదులుగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని ఆరెగూడెంలో శనివారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సేవలను కొనియాడారు. వృత్తిదారుల మరణాల నివారణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కల్లును ప్రోత్సహించి శీతలపానీయంగా ప్రకటించాలని కోరారు. ఎంపీటీసీ బద్దం అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు ఉయ్యాల రాములు, నాయకులు బత్తుల లక్ష్మయ్య, కొయ్యడ సైదులు, అనంతుల అంజయ్య, బొంగు రమేష్, పల్లె లింగస్వామి, భిక్షం, స్వామి, ఎరుకల మల్లేష్, జంగయ్య, కృష్ణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

గ్రామ పండుగలతో ఐక్యత



ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే



అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : గ్రామ పండుగలతో ప్రజల్లో ఐక్యత మరింతగా పెరగనుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ గ్రామపంచాయతీ మధిర గ్రామమైన లింగారెడ్డిగూడెంలో నిర్వహిస్తున్న అభయాంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన, మర్లమైసమ్మ అమ్మవారి బోనాల వేడుకల్లో భాగంగా శనివారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండి ఇలాంటి వేడుకలను మరింతగా విజయవంతం చేసుకోవాలన్నారు. అనంతరం సమస్యలు తెలుసుకునేందుకు గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, నిర్వాహకులు బొమ్మిరెడ్డి రాఘవరెడ్డి, తొర్పునూరి చిన్న మల్లేశం, ఉప్కాగుల రమేష్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుర్కంటి వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, చిరందాసు ధనుంజయ్య, చింతల దామోదర్‌రెడ్డి, తొర్పునూరి మల్లేష్‌గౌడ్, ఊడుగు మల్లేష్, జింకల కృష్ణ కందాల వెంకట్‌రెడ్డి, వెంకటేష్, టి. అరవింద్‌గౌడ్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తా : ఎమ్మెల్సీ

లింగారెడ్డిగూడెం గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న అభయాంజనేయస్వామి ధ్వజ స్తంభ ప్రతిష్టాపన, మర్లమైసమ్మ అమ్మవారి బోనాల మహోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొంగు లావణ్య, సుర్వి నర్సింహ, బొమ్మిరెడ్డి రాఘవరెడ్డి, రాంరెడ్డి, రమేష్, అంజన్‌రావు, సుర్కంటి కనకరెడ్డి, లక్ష్మయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, కృష్ణ, వెంకట్‌రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్ : సీపీఎం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఊరేగించి బస్టాండ్ వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ పాలనలో సామాన్యుడికి రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కీసరి అరుణ, నర్సిరెడ్డి, రొడ్డ అంజయ్య, చీరిక సంజీవరెడ్డి, బూరుగు కృష్ణారెడ్డి, బద్దం అంజయ్య, బాలయ్య, ధర్మారెడ్డి, సైదులు, వెంకటేశం, అంజిరెడ్డి, నందీశ్వర్, మదార్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సాగుజలాలు అందించాలి



సంస్థాన్ నారాయణపురం : చెర్లగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు కాలువల ద్వారా సాగుజలాలు అందించాలి. చెరువులను నింపాలి. ఈ ప్రాంతంలో మొలక చెరువును రిజర్వాయర్‌గా మార్చాలి. ఫ్లోరైడ్ ప్రాంతం కావడంతో, వర్షాధారితంతో రైతులు కరువు వచ్చినప్పుడు తీవ్రంగా నష్టపోతున్నందున సాగు జలాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయి.

– ఈదుళ్ల నర్సింహ, బట్టోనిబావి

బస్సు సౌకర్యం కల్పించాలి



పుట్లకంట గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో యాదగిరిగుట్టకు సంబంధించిన బస్సు వచ్చేది. ఆ బస్సును పునరుద్ధరించాలి. బస్సులు లేకపోవడంతో, 3కి.మీ.లు ఉన్న దేవిరెడ్డిబంగ్లా, కిలోమీటరున్నర జనగాం గ్రామానికి వెళ్లి వెళ్లాల్సి వస్తుంది. బస్సు సౌకర్యాన్ని వెంటనే కల్పించాలి.

– దోనూరి యాదిరెడ్డి, పుట్లకుంట

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



జయ జానకి నాయక : అంజిరెడ్డి
11.00, 2.00, 6.00, 9.00
నేనే రాజు నేనే మంత్రి : శ్రీనివాస :
11.15, 2.15, 6.15, 9.15

కూరగాయల ధరలు

టమాట– 50, వంకాయ–40,దొండకాయ–20, ఆలుగడ్డ–20, దోసకాయ–20, బెండకాయ –30, పచ్చిమిర్చి–30, కీర–30, పొట్ల కాయ–25, బిన్నీస్–40, క్యాప్సికం–40, క్యాలీఫ్లవర్ –30, గోకరకాయ–20, బీరకాయ–30, కాకర కాయ–25, సోరకాయ–15,క్యారెట్–60, క్యాబే జీ–30, చామగడ్డ–30, బీట్‌రూట్–40,కందగడ్డ –30, చిక్కుడుకాయ–20, మునగకాయ–50.

మాజీ సర్పంచ్ బాలయ్య గౌడ్ మృతికి నివాళి



నివాళులు అర్పిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : మండలంలోని ధర్మోజిగూడెం మాజీ సర్పంచ్ చెరుకు బాలయ్యగౌడ్(72) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. సంతాపం తెలిపిన వారిలో గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముప్పిడి సైదులుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ చిన్నం మల్లేషం, నాయకులు కొండూరు వెంకన్న, బత్తుల లక్ష్మయ్య, కొయ్యడ సైదులు, వెంకటేశం, సత్తయ్య, జంగారెడ్డి, పెద్దులు, బొడిగె ప్రభాకర్ ఉన్నారు.

విధిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలి

చౌటుప్పల్ : బాలింతలు, గర్భిణులు, చిన్నారులు విధిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని ఎంపీహెచ్‌ఏ ఎస్.వరకుమారి అన్నారు. మండల కేంద్రంలోని విద్యానగర్‌కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గ్రామీణ వైద్యపోషకాహార దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ టీకాలు వేసుకోకుండా నిర్లక్ష్యం చేసినా ఎంతో ప్రమాదమన్నారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్ కె.లావణ్య, అంగన్‌వాడీ టీచర్ కె.అయిలమ్మ ఉన్నారు.



వేతన సవరణ చేయాలి

చౌటుప్పల్ : గ్రామీణ తపాలా ఉద్యోగుల వేతన సవరణ కోసం ఏర్పాటు చేసిన కమలేష్‌చంద్ర కమిటీ సిఫారసులను అమలు చేయాలని గ్రామీణ డాక్ సేవకల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. వేతన సవరణ చేయాలని పట్టణంలో చేపట్టిన సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరింది.

ఘనంగా మునీశ్వర్ల జాతర





మునీశ్వర్లగుట్టపై పూజలు చేసేందుకు బారులుదీరిన భక్తులు, నగదు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

రామన్నపేట : మండలంలోని మునిపంపుల గ్రామంలో శనివారం మునీశ్వరుల జాతరను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏటా శ్రావణమాసం చివరి శనివారం రోజున జాతరను నిర్వహిస్తారు. పూర్వకాలంలో మునులు గుట్టపై తపస్సుచేసి సమీపంలోని చెరువులో స్నానమాచరించి పక్కనే ఉన్న శివాలయంలో పూజలు చేసేవారని గ్రామస్తుల నమ్మకం. ఉత్సవాల్లో భాగంగా మునీశ్వరుల ఆశీస్సుల కోసం గుట్టపై మునులు తపస్సు చేసిన ప్రదేశంలోకి ప్రవేశించే ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడ్లబండ్లను, ట్రాక్టర్లను మామిడి తోరణాలు, రంగురంగుల చీరలతో అలంకరించి గుట్టచుట్టూ కోలాటాలు, భజనలతో ప్రదక్షిణచేసి ఫలహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచిన ఎండీ మైనొద్దీన్ ఎడ్ల బండికి, మెట్టు క్రిష్ణారెడ్డికి చెందిన ట్రాక్టర్‌కు అదేగ్రామానికి చెందిన రచ్చ ఎల్లయ్య 516రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. గ్రామస్థులంతా ఉపవాసం ఉన్నారు. ఉత్సవాల సందర్భంగా మెరా(మునిపంపుల ఎంప్లాయిస్ అండ్ రిటైరీస్ అసోషియేషన్) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ రంగాలలో సేవలందించిన గ్రామస్తులను సన్మానించారు. ఈ వేడుకలలో సర్పంచ్ కూనూరు రాములమ్మ, ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరాచారి, ఉపసర్పంచ్ యాదాసు యాదయ్య, మెరా అధ్యక్ష కార్యదర్శులు గంటె పాక నర్సింహ, ఉయ్యాల భిక్షం, వార్డు సభ్యులు బూడిద భిక్షం, తాళ్లపల్లి జితేందర్, తొల్పునూరి చంద్రశేఖర్, ఉయ్యాల జానకమ్మ, చొల్లేటి ప్రభాకరాచారి, ఏలూరి కుమారస్వామి, మేకల యాదమ్మ, తత్తరి అంజమ్మ వివిధపార్టీల నాయకులు అయ్యాడపు నర్సిరెడ్డి, మామిండ్ల అశోక్, తొలుపునూరి శ్రీనివాస్, కూనూరు రవికుమార్, మామండ్ల కిష్టయ్య, పద్మారెడ్డి, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తోటివారికి సాయం అందించాలి



చేతికర్రలను అందజేస్తున్న శివసేన యూత్ సభ్యులు

చౌటుప్పల్ : ప్రతి ఒక్కరూ సమాజంలోని తోటి వారికి సాయమందించాలని ఎస్‌ఐ చిల్లా సాయిలు అన్నారు. మండలంలోని తంగడపల్లిలో శనివారం శివసేన యూత్ ఆధ్వర్యంలో 120 మంది వృద్ధులకు చేతి కర్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తమ వంతుగా చేయూతనిచ్చినప్పుడు ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు. పేదలు, నిరాశ్రయులను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. యూత్ నిర్వాహకుడు ఏ.చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థాన్‌నారాయణపురం జెడ్పీటీసీ శివశంకర్, స్థానిక సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి, పంచాయతీ కార్యదర్శి గిరికాటి రాజేష్, లయన్స్‌క్లబ్ చైర్మన్ ఎం.రమేష్, వనితా క్లబ్ అధ్యక్షురాలు పి.రజిత, వాసవీ క్లబ్ చైర్మన్ మధు, నాయకులు కొండూరు వెంకన్న, కిష్టయ్య, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

Zone Guide

విమోచన దినాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం : సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సాగర్ల లింగయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బచ్చనగోని దేవేందర్, జిల్లా నాయకులు వంగరి రఘు, ఆత్కూరి రాములు, సూరపల్లి శివాజీ, మండల నాయకులు జక్కర్తి భిక్షపతి, గొల్లూరి యాదగిరి, జనగాం నర్సింహ, సుర్వి రాజు, సుర్వి దామోదర్, వెంకటేష్, తంగెళ్ల సత్తయ్య, సాగర్ల లింగయ్య, సికిలమెట్ల వెంకటేశం, భాస్కర నర్సింహ, గుర్రం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో బ్రెడ్ల పంపిణీ



చౌటుప్పల్ : ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు రామచంద్రారెడ్డి, వరికుప్పల మహేష్, ఎల్కరాజు నరేష్, పొట్ట రవితేజ, నవీన్ తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ

మల్లారెడ్డి
అంశం : పత్తిసాగు
ఏఓ



సంస్థాన్ నారాయణపురం :

ప్రశ్న : ముసురు కురుస్తున్నందున పత్తిలో ఎలాంటి సమగ్ర చర్యలు చేపట్టాలి?

జవాబు : రసం పీల్చే పురుగులు, వర్షానికి పూర్తిగా తగ్గిపోతాయి. వర్షం తగ్గిన రెండు రోజుల తర్వాత పురుగుల నివారణ మందులు పిచికారీ చేయాలి. రెండో దశ ఎరువులను అందించాలి.

ప్ర: రెండో దఫా ఎరువులు ఎకరాకు ఎంత వేయాలి?

జ: రెండో దఫాలో ఎకరాకు యూరియా 25 కిలోలు, పొటాష్ 15 కిలోల చొప్పున అందించాలి. కాంప్లెక్స్ ఎరువులు వాడకూడదు.

ప్ర: వేరుకుళ్లు తెగులుతో పత్తి మొక్కలు చనిపోతున్నాయి? ఎలాంటి నివారణ చర్యలు చేపట్టాలి?

జ: వేరుకుళ్లు తెగులు వర్షానికి ఉధృతి పెరిగే అవకాశం ఉంది. ఒక మొక్కకు ఉన్న వేరుకుళ్లు తెగులు నీటి ద్వారా వ్యాప్తి చెందే అవకాశం ఉంది. నీటిని చేలల్లో నిల్వ ఉండనీయకుండా చూసుకోవాలి. సీఓసీని లీటరు నీటికి 3ఎంఎల్ చొప్పున కలిపి పంపునకు ఉన్న నాజిల్‌ను తొలగించి, మొక్క వేరు తడిచేలా వేర్ల వద్ద పోయాలి. దీంతో పూర్తిగా వేరుకుళ్లును రాకుండా చూడలేం. కానీ, ఉధృతిని మాత్రం అరికట్టవచ్చు.

ప్ర: పేనుబంక, పచ్చదోమ, తెల్లదోమ, ఆకుముడతకు ఎలాంటి మందులు పిచికారీ చేయాలి?

జ: వీటి నివారణకు గానూ బొట్టుపెట్టే పద్ధతిలో మోనోక్రోటోఫాస్‌ను 1:4 నిష్పత్తిలో మొక్కకు పెట్టడం వల్ల నివారించవచ్చు.